నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 19 జులై 2024 | www.navatelangana.com

రైతు వేదికలో కేసీఆర్, హరీశ్ రావు ఫోటోలు తొలగించాలి



- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ మండల నాయకులు

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా రైతు వేదికలలో కేసీఆర్, హరీష్ రావు ఫోటోలు తొలగించకపోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల నాయకులు మండిపడ్డారు. గురువారం రాఘవపూర్ రైతు వేదికలలో రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రుణమాఫీ లాంచనాన్ని వీక్షించడానికి వచ్చిన రైతులకు నాయకులకు రైతు వేదిక భవనంపై కేసీఆర్, హరీష్‌రావు ఫోటోలు దర్శనమిచ్చాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా అధికారులు మాత్రం కేసీఆర్, హరీష్ రావుల ఫోటోలు తొలగించకపోవడం సరైనది కాదని, వెంటనే అధికారులు స్పందించి మండలంలో ఉన్న రైతు వేదికలో కేసీఆర్, హరీష్ రావు ఫోటోలు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు, అంజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, సదాశివరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు...........

వివిఎన్ డ్రగ్స్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి



యజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి
సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజయ్య

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం : గడ్డపోతారం పారిశ్రామికవాడలో వివిఎన్ డ్రగ్స్ పరిశ్రమలో పని చేస్తున్న మూడు వందల మంది కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఏడు నెలలు జీతాలు వెంటనే చెల్లించాలని, పరిశ్రమపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రాజయ్య డిమాండ్ చేశారు. గురువారు అయన విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో పరిశ్రమ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్ఆర్పి ప్లాంట్ కాలం ఎక్కిన నిరసన తెలుపుతున్న కార్మికుల కార్మికుల దగ్గరికి పరిశ్రమ యాజమాన్యం వచ్చి చర్చలు జరిపి నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడు నెలల నుంచి కార్మికులకు వేతనాలు చెల్లించకపోతే కార్మికులు ఎలా జీవించాలని ఆయన ప్రశ్నించారు. కార్మికుల పట్ల యజమాన్యం ఇంత మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. కార్మిక అధికారులు వెంటనే జోక్యం చేసుకొని కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

చారిత్రాత్మకం సీఎం రేవంత్ రైతు రుణమాఫీ





ఎమ్మెల్యే జీఎంఆర్
జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ ను అడ్డగించిన కాంగ్రెస్ శ్రేణులు
నవ తెలంగాణ జిన్నారం

రైతు రుణమాఫీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న గొప్ప చారిత్రాత్మక నిర్ణయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. లక్ష రూపాయల లోపు రుణమాఫీ శుభసందర్భంగా గురువారం సాయంత్రం జిన్నారం మండలం సొలక్ పల్లి గ్రామ పరిధిలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సంబరాల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రుణమాఫీ పొందిన రైతులకు మిఠాయిలు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీకి అనుగుణంగా రుణమాఫీ తో రైతులు సంబరాలు చేసుకుంటున్నారు అన్నారు. ఆగస్టు నెలాఖరులోపు రెండు లక్షల రూపాయల లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తోందన్నారు. మొదట విడతలో పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు క్లస్టర్ల పరిధిలోని 2843 రైతులకు లక్ష రూపాయల రూపు రుణాలు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను గడపలకు గడపగడపకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌ను అడ్డుకున్న కాంగ్రెస్ శ్రేణులు

గురువారం సోలక్పల్లిలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాల కార్యక్రమంలో భాగంగా హాజరైన జిన్నారం మండలం సంగారెడ్డి జిల్లా పరిషత్తు మాజీ వైస్ చైర్మన్ జిన్నారం, జెడ్పిటిసి కుంచాల ప్రభాకర్ కార్యక్రమానికి హాజరు కాగా జిన్నారం మాజీ ఎంపీపీ ధర్మ గౌని రవీందర్ గౌడ్, జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ బృందం ఒక్క సారిగా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ అడ్డుకున్నారు. ఏళ్ల తరబడిగా కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలకు నాయకులకు గౌరవం దక్కాల్సిందేనట్టు వారు పట్టుబట్టారు. ఒక దశలో రవీందర్ గౌడ్ వడ్డే కృష్ణలు సంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ ను వేదిక నుంచి వెనక్కి పంపించాల్సిందేనని తాము పట్టుబట్టినట్లు చెప్పారు. కార్యక్రమం ప్రారంభ సమయంలో కొద్దిసేపు రసాభాస వాతావరణం చోటు చేసుకోవడం తదుపరి అందరూ కలిసి స్వీట్లు తినిపించుకొని రైతు రుణమాఫీ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు, గాలి అనిల్ కుమార్, సంగారెడ్డి జిల్లా పరిషత్తు మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, సో లక్ పల్లి మాజీ సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, బత్తుల మహేష్ వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు..

పేదలకే భూమి చెందాలని దేవాదాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలోని దేవాదాయ శాఖ కార్యాలయం ముందు మెదక్ జిల్లా చేగుంట మండలం చిత్తోజు పల్లి గ్రామ రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేశం, రైతు సంఘం జిల్లా నాయకులు మద్ది లక్ష్మీ, నరసయ్యలు మాట్లాడుతూ చితోజి పల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 266/1 లోగల భూమిలో గ్రామ రైతులు సుమారు 200 కుటుంబాలు సాగు చేసుకుని కుటుంబాలు పోషించుకుంటున్నారు. 1954-55 కసర, పానీ ప్రకారం ప్రభుత్వ భూమి అనంతరం 1964-65 కాలంలో భూమి యజమాని భూదాన యజ్ఞ బోర్డుకు దానం చేశారన్నారు. రైతులు కాస్తులో ఉన్న రైతులకు 60 నుంచి 70 సంవత్సరాల వరకు సాదా బైనామా రాసిస్తూ రైతులకు వెంకట కిషన్ రావు రసీదులు ఇచ్చారని తెలిపారు. అనంతరం 74లో సీలింగ్ చట్టం ద్వారా రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. 1993లో రైతులకు మళ్లీ పట్టాలు ఇచ్చిన అనంతరం 2004లో భూదాన యజ్ఞ బోర్డ్ ద్వారా 92 మంది రైతులకు పట్టాలు ఇచ్చారు. రైతులు భూమిలో కాస్తు చేసుకొని జీవనం సాగిస్తుండగా, వారిని బెదిరించి ఆ భూమిని మళ్లీ భూదాన బోర్డు ద్వారా మాభూమి మాకు ఇచ్చారని కొంతమంది రైతులను భయభ్రాంతులకు గురిజేస్తూ కోర్టు నుంచి నోటీసులు పంపించారని తెలిపారు. రైతులు కోర్టులో రైతులకున్న ఆధారాలు, పట్టాలు తదితర వాటితో జవాబు ఇచ్చారు. ఈ నెల 16వ తేదిన మెదక్ జిల్లా దేవాదాయ శాఖ వారు రైతులకు 266 సర్వే నంబరు భూమిని వెంకటేశ్వర స్వామికి రిజిస్ట్రేషన్ చేస్తున్నామని నోటీసులు పంపించారు. ఈ భూమిని రైతులు సాగు చేసుకుంటున్నా, మళ్లీ రైతులకు భయపెట్టిస్తూ నోటీసులు జారీ చేస్తున్నారన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వం నుంచి భూదాన యజ్ఞ బోర్డు నుంచి పట్టాలు వచ్చినా రికార్డు ధరణి ఆన్లైన్‌లో పొందుపరచకుండా మోసం చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, దేవాదాయ శాఖ వారు స్పందించి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రిజిస్ట్రేషన్ చేయడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మద్ది శీను, గొల్ల రాజు, ప్రశాంత్, శ్రీశైలం, నాగరాజ్, మద్ది శ్రీనివాస్, గుట్ట మల్లయ్య, మడియాల శ్రీనివాస్, గిరికల పరశురాములు , లక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెడిడెన్షియల్ లా కాలేజీలో న్యాయ అవగాహన సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెడిడెన్షియల్ లా కాలేజీలో గురువారం న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అదేవిదంగా వారి బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదగాలన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెడిడెన్షియల్ లా కాలేజీ ప్రిన్సిపాల్ గీతాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ... రూ.811.68 కోట్లు



- 150186 మంది రైతులకు లబ్ధి
- ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు రైతు వేదికల్లో సంబరాలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో మాట్లాడిన సీఎం
- డాకూర్ నుంచి సీఎంతో మాట్లాడిన రైతులు...
- మంత్రి దామోదర రాజనర్సింహ
- నేటి నుంచే కొత్త రుణాలు షురూ
- 30 రోజుల వరకు రైతుల సందేహాల నివృతి

రుణ మాఫీ సంబరాల్ని పండగ మాదిరి జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రూ.2 లక్షల రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా గురువారం రూ.1లక్ష వరకు ఉన్న పంట రుణాల్ని మాఫీ చేసింది. రైతుల రుణ ఖాతాల్లో డబ్బుల్ని జమ చేశారు. రైతు వేదికల్లో సంబరాలు జరిపారు. మూడు జిల్లాల రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. దాకూరు సంబరాల్లో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. రుణమాఫీ గొప్ప కార్యమని దాన్ని ఏ చిన్న సమస్య తలెత్తకుండా అమలు చేయాలని బ్యాంకర్లకు సీఎం సూచించారు.

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రైతు సంక్షేమ పథకాల్లో భాగంగా రైతు నేస్తం పేరిట రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ సీఎం రేవంత్‌రెడ్డి మెదక్ చర్చీ, కొమురెల్లి మల్లన్న సాక్షిగా ఆగస్టు 15 వరకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఆ రెండు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీకి కట్టుబడిన రాష్ట్ర ప్రభుత్వం జులై 18న తొలి దశ రుణమాఫీకి శ్రీకారం చుట్టింది. మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి మూడు జిల్లాల్లోనూ రూ.1 లక్ష వరకు పంట రుణాల్ని మాఫీ చేశారు. రైతుల ఖాతాల్లో డబ్బుల్ని జమ చేశారు. లక్ష నుంచి రూ.1.50 లక్షవ వరకు ఉన్న రుణాల్ని సైతం జులై చివరి వారంలో మాఫీ చేయనున్నారు. ఇక మూడో దశలో రూ.2 లక్షల వరకు ఉన్న రుణాల్ని ఆగస్టు 15 వరకు మాఫీ చేయడం ద్వారా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వం చూస్తోంది.

150186 మందికి రూ.811.68 కోట్లు మాఫీ

ఉమ్మడి మెదక్ జిల్లాలో తొలి విడతగా రూ.1 లక్ష వరకు ఉన్న పంట రుణాల్ని మాఫీ చేశారు. మూడు జిల్లాల్లో కలిపి 150186 మంది రైతుల పేరిట ఉన్న రూ.811.68 కోట్ల రుణాల్ని ప్రభుత్వం మాఫీ చేసింది. మెదక్ జిల్లాలో 45882 మంది రైతులకు రూ.241.82 కోట్ల రూపాయలు రుణమాఫీ అయ్యింది. వీరందరికీ నేరుగా ఆయా బ్యాంకుల్లో రుణ ఖాతాల్లో డబ్బుల్ని జమ చేయబడ్డాయి. సంగారెడ్డి జిల్లాలో 51167 మంది రైతులకు రూ.279.62 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 53137 మంది రైతులకు రూ.290.24 కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి. వీరందరికి కూడా ఖాతాల్లో డబ్బులు జమ చేయబడ్డాయి.

నేటి నుంచి కొత్త రుణాలు మంజూరు

రూ.1 లక్ష వరకు పంట రుణాల్ని మాఫీ చేసినందున అట్టి రైతులందరికీ శుక్రవారం నుంచే ఆయా బ్యాంకర్లు కొత్తగా పంట రుణాలివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. రుణమాఫీ వర్తించిన రైతుల్లో రెన్యూవల్ చేసుకుంటే మాఫీ అయిన డబ్బుల్ని వారి తాఖాల్లో జమ చేయబడతాయి. రుణం చెల్లించకుండా ఉంటే ప్రభుత్వం వేసిన డబ్బుల్ని అప్పు కింద జమ చేసుకుంటారు. అట్టి రైతులకు కొత్తగా తిరిగి పంట రుణాల్ని మంజూరు చేస్తారు. ఇప్పటికే కొందరు రైతులు పంట రుణాల్ని సకాలంలో వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేసుకున్నారు. వారందరికీ కూడా రుణమాఫీ వర్తించింది. అయితే అట్టి రైతుల అప్పు క్లియర్‌గా ఉన్నందున ప్రభుత్వం మాఫీ చేయబడిన డబ్బుల్ని సదరు రైతుల ఖాతాల్లో బ్యాంకర్లు జమ చేస్తారు. అట్టి డబ్బుల్ని రైతులు తమ వ్యవసాయ అవసరాలుకు వినియోగించుకునే అవకాశముంది. ప్రభుత్వం మాఫీ చేసిన పంట రుణాలకు సంబంధించిన డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయబడినందున అట్టి డబ్బుల్ని రైతులు తీసుకున్న ఇతర కమర్షియల్ రుణాల కింద జమ చేయకూడదని ప్రభుత్వం ఆదేశించింది. రుణమాఫీ డబ్బుల్ని కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగపడేలా ప్రభుత్వం చూస్తుందన్నారు. కమర్షియల్, సమభావన, ఇతర గ్రూపుగా తీసుకున్న రుణాల కింద రుణమాఫీ డబ్బుల్ని జమ చేయకూడదనే నిబంధన ఉన్నందున రైతులకు ఇబ్బంల్లేకుండా పోయాయి. ఎందుకంటే ఇప్పటికే కొందరు బ్యాంకర్లు పంట రుణాల్ని సకాలంలో చెల్లించడంలేదని చెప్పి రైతుల ఖాతాల్ని హోల్డ్‌లో పెట్టారు. రైతులకు పింఛన్, ప్రధాని కిషాన్ యోజన డబ్బులు, ధాన్యం అమ్మిన డబ్బులు ఖాతాల్లో జమ చేయగానే అప్పుల కింద పట్టుకున్నారు. లేదంటే ఖాతాల్లోంచి విత్‌డ్రా చేసుకునే వీల్లేకుండా చేశారు. అందుకే ప్రభుత్వం అలాంటి ఇబ్బందులకు రైతుల్ని గురి చేయవద్దంటూ స్పష్టంగా ఆదేశించింది. రుణమాఫీ జాబితాల్లో పేర్లు లేని రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్లలో రుణమాఫీ సహాయ కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. టోల్‌ఫ్రీ నెంబర్లకు సంప్రదించే వీలుంది.

డాకూర్ రైతులతో సీఎం మాటామంతి

లక్ష వరకు రుణమాఫీ చేసిన సందర్భంగా ప్రభుత్వం రైతు వేదికల్లో సంబరాలు నిర్వహించింది. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి మూడు జిల్లాల్లోని కొన్ని క్లస్టర్లలో రైతు వేదికల్లో లబ్ధిదారులైన రైతులతో సంబరాలు నిర్వహించారు.

జిల్లా	రైతు ఖాతాలు	రుణ మొత్తం
సంగారెడ్డి	51167	రూ.279.62
సిద్దిపేట	53137	రూ.290.24
మెదక్	45882	రూ.241.82
మొత్తం	150186	రూ.811.68

సాయంత్రం 4 గంటలకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడారు. రైతుల నుంచి అభిప్రాయాలు స్వీకరించి అనంతరం రుణమాఫీ లక్ష్యం, ప్రభుత్వం ఉద్దేశాన్ని వివరించారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలోని డాకూర్ రైతు వేదికలో నిర్వహించిన సంబరాల్లో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. అక్కడి రైతులో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుండగా ఓ రైతు లేచి మాట్లాడాతూ అందరికీ దండాలన్నారు. ఇంతలో సీఎం కల్పించుకుని అక్కడ ఉన్న మంత్రి దామోదర రాజనర్సింహకు పెద్ద దండం పెట్టు ఆయనకు పెడితే మాకందరికీ పెట్టినట్లే అంటూ చమత్కరించారు. వచ్చే నెలలో మాఫీ చేస్తానంటే కాదు ఈ నెలలోనే మాఫీ చేయాలని పట్టుపట్టారని గుర్తు చేశారు. మెదక్ జిల్లాలోని కొడిపల్లి రైతు వేదిక సంబరాల్లో పాల్గొన్న రైతులతో సీఎం మాట్లాడారు. అంతకు ముందు బ్యాంకర్లు, జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ రుణమాఫీ పథకం గొప్ప కార్యమన్నారు. పండగలా చూడాలన్నారు. బ్యాంకర్లు రైతుల్ని ఏ చిన్న ఇబ్బందికీ గురి చేయొద్దని కోరారు. రుణమాఫీ అయిన రైతులకు తిరిగి కొత్తగా పంట రుణాలివ్వాలని కోరారు. ప్రభుత్వం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందన్నారు. అందుకు బ్యాంకర్లు సహాకరించాలని కోరారు. సంగారెడ్డి జిల్లాలోని డాకూర్ రైతు వేదికలో నిర్వహించిన రుణమాఫీ సంబరాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. రైతులతో ఆయన మాట్లాడారు. మూడు జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు క్రాంతి వల్లూరు, రాహుల్‌రాజ్, మను చౌదరి పాల్గొన్నారు.

జీతాల కోసం వివిఎన్ డ్రగ్స్ కార్మికుల తీవ్ర నిరసన





- పరిశ్రమలో ప్లాంట్ కాలం ఎక్కి ఆర్తనాదాలు చేసిన కార్మికులు
- జీతాలు చెల్లించే వరకు దిగేదిలంటూ దిగేది లేదంటూ భీష్మించిన కార్మిక శ్రేణులు
- ఏడు నెలలుగా జీతాలు అందకపోతే మా బతుకేంటని యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం

నవతెలంగాణ-జిన్నారం

ఏడు నెలలుగా తమకు జీతాలు అందకపోతే తమ కుటుంబాలు ఏమైపోతాయంటూ రోడ్డు మీదికి వచ్చిన తమ బతుకులు సాగేది ఎట్లా అంటూ జిన్నారం మండల పరిధిలోని వివిఎన్ డ్రగ్స్ కార్మికులు గురువారం తీవ్రమైన ఆగ్రహంతో కూడిన నిరసన కార్యక్రమాన్ని ప్రదర్శించారు. మండల పరిధిలోని గడ్డపోతారు పారిశ్రామికవాడలో గల వివిఎన్ డ్రగ్స్ పరిశ్రమలో ఏడు నెలలుగా తమకు జీతాలు అందకపోవడంతో ఓపిక నశించిన కార్మికులు పరిశ్రమలోని ప్లాంట్ కాలం ఎక్కి జీతాలు చెల్లించాలని, సమస్య పరిష్కరించే వరకు దిగేది లేదంటూ అధికారులు, యాజమాన్యం మా గోడు మీకు పట్టదా అంటూ తీవ్రమైన ఆగ్రహంతో నిరసన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా కాలం ప్లాంట్ నుంచే నినాదాలు చేస్తూ సమస్య పరిష్కరించే వరకు కాలం దిగేది లేదని సమస్య పరిష్కారం కాకపోతే పైనుంచి దూకుతామంటూ పలువురు కార్మికులు తమ అక్కసుతో కూడిన ఆగ్రహాన్ని ఆవేదనను వెలిబుచ్చారు. కార్మికుల సంక్షేమం శ్రేయస్సును ఎవరు విస్మరించినా సహించేది లేదంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వారు కొనసాగించారు. ఏడు నెలలుగా జీతాలు రాకపోతే భార్య పిల్లలను ఎలా పోషించాలి, తమ కుటుంబాలను ఎలా నడపాలంటూ నిరసన ప్రదర్శనలో వారు దీనంగా ప్రశ్నిస్తుండడం పలువురిని కలిచి వేసిందంటూ గడ్డపోతాను పారిశ్రామిక వాడ ప్రాంత కార్మిక జనం వాపోయారు. లాభాల యావ, ఉత్పత్తుల పెంపు, తమ వస్తు సేవల కొనుగోలుకు మార్కెట్ల వెతుకులాట, పరిశ్రమల విస్తరణ ఇలాంటి అంశాల్లో పారిశ్రామిక యాజమాన్యాలకు ప్రత్యేక దృష్టి, వ్యాకులత కార్మికుల సంక్షేమం శ్రేయస్సుపై వేతనాలు సమయానుకూలంగా చెల్లించడం పై ఎందుకు ఉండడం లేదంటూ స్థానిక పారిశ్రామిక వాడ కార్మికులు పలువురు తమ నిస్సహాయ స్థితిని వెలిబుచ్చారు.

అధికారుల సందర్శన

జిన్నారం మండలం గడ్డ పోతారం పారిశ్రామిక వాడలోని వివిఎన్ డ్రగ్ పరిశ్రమలో ప్లాంట్ కాలం ఎక్కి ఏడు నెలలుగా తమకు జీతాలు అందడం లేదంటూ తీవ్రమైన నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన సమాచారాన్ని తెలుసుకున్న పలువురు అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. జిన్నారం ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, నర్సాపూర్ లేబర్ కమిషనర్ సత్యం ప్రసాద్ తదితరులు వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. కాగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు స్థానిక పారిశ్రామిక వాడకు చెందిన కార్మికులు కొందరు తెలిపారు. తమ సమస్యను పరిష్కరించడంలో పరిశ్రమల వర్గాలకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులు స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని కార్మికుల పలువురు డిమాండ్ చేశారు. వివిఎన్ డ్రగ్స్ పరిశ్రమ ప్లాంటలో లాంటి కాలం ఎక్కి ఏడు నెలలుగా అందని జీతాల కోసం కార్మికుల పోరాటం చేస్తున్నారంటే వారు పడే అవస్థలు ఇన్ని అన్ని కావని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు

మోడీ హయాంలో రాజ్యాంగానికి ప్రమాదం



- ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్న బీజేపీ
- హక్కులపై పోరాటం చేస్తున్న వారిపై రాజద్రోహం కేసులు సిగ్గుచేటు
- నమ్మించి మోసగించిన కేసీఆర్‌కు తగిన గుణపాఠం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వ హయాంలో రాజ్యాంగానికి పెను ప్రమాదం పొంచి ఉందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అధ్యక్షతన గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొందరి చేతుల్లోనే ఉన్న దేశ సంపద పేదలందరికీ చేర్చాలన్నదే సీపీఐ లక్ష్యమన్నారు. ఇందుకోసం నిరంతర పోరాటం, ఉద్యమాలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశ ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. నల్ల చట్టాలపై 750 మంది రైతులను పొట్టన పెట్టుకున్న ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పగా, ఇప్పటివరకు మద్దతు ధర చట్టం తీసుకురాకపోవడం సిగ్గుచేటన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఫ్రాన్స్ విజయం ప్రపంచ దేశాలలో గర్వ కారణంగా నిలుస్తుందన్నారు. అదే స్ఫూర్తితో దేశంలో వామపక్ష, కమ్యూనిస్టు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తూ సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. దేశ చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం సువర్ణాక్షరాలతో నిలుస్తుందన్నారు. జాతీయ పార్టీగా సీపీఐ ఉన్నప్పటికీ ఇక్కడి దోపిడి, రైతులు, రైతు కూలీలు, శ్రమజీవుల హక్కుల పరిరక్షణ కోసం త్యాగాలు చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగస్వామిగా నిలిచినట్లు స్పష్టం చేశారు. అలాగే మునుగోడులో ఇచ్చిన హామీలను నెరవేర్చని కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. సర్వే నంబర్ల వారిగా సమగ్ర సర్వే నిర్వహిస్తే గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులు, ఎమ్మెల్యేల కుటుంబ సభ్యుల బండారం, భూ బాగోతం బయటపడుతుందన్నారు. నమ్మించి పేద ప్రజల గొంతు కోసిన కేసీఆర్ వివిధ కుంభకోణాల్లో మునిగిపోగా, కనీసం తన కూతురు కవితను సైతం కాపాడుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించి కేసీఆర్ ఘన చరిత్రను బయటపెట్టాలని సూచించారు. రాష్ట్రంలో సీపీఐ నిర్వహించిన రైతు పోరాటాల ఫలితంగానే గత సర్కార్ కొన్ని రైతు పథకాలను అమలు చేసిందని, ప్రస్తుత సీఎం పంట రుణమాఫీని వర్తింపజేస్తుండగా, పేద వర్గాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సైతం దృష్టి సారించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ప్రకాష్ రావు, వెంకట్రాంరెడ్డి, రంగారెడ్డి, నరసింహారెడ్డి, శివలింగు కృష్ణ, దయానంద రెడ్డి, రాజేశం, చింత శ్రీను, జనార్ధన్, మధు, నర్సింలు, బిక్షపతి పాల్గొన్నారు.

గైడ్ లైన్స్ ప్రకారమే రుణమాఫీ



- రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి : తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం చేపట్టిన రైతు రుణ మాఫీ ద్వార జమ అయ్యే రుణం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండ నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్సు హాలులో రైతుల రుణమాఫీపై బ్యాంకర్లతో కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తునట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్ట కుండా వారి ఖాతాలో జమ అయిన రుణమాఫీ రూపాయలను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. జిల్లా లో 51167 మంది రైతులకుగాను రూ.279.62 కోట్లు రైతులకు రుణ మాఫీ లభించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండ వారి ఖాతాలో జమ అయిన రుణమాఫీ రూపాయలను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల లిస్టు డిస్ప్లే చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. 30 రోజుల పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు. లీస్టులో రైతుల పేర్లు లేని యెడల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు రుణమాఫీ సహాయ కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్‌లను (08455-276456) సంప్రదించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల నుంచి పంట వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనింగ్ కలెక్టర్ మనోజ్. ఐఏఎస్, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారి అంబికాసోని, ఎల్‌డిఎం వెంకటేశ్వర్లు, ఎస్బిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కోఆపరేటివ్ బ్యాంకు, ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ చరిత్రలో ఇది చారిత్రాత్మక దినం



- జిల్లాలో రూ.279.62 కోట్లు రుణమాఫీ
- లక్ష రుణమాఫీలో అందోల్ ఫస్ట్
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక దినమని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీకి కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం డాకూర్ రైతు వేదికలో నిర్వహించిన లక్ష రుణమాఫీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి లక్ష రుణమాఫీ ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో 48 వేల రైతు కుటుంబాలకు రూ.279.62 కోట్లు రుణమాఫీ జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని లక్ష రుణమాఫీలో అందోలు లో 20 వేల మంది రైతు కుటుంబాలకు రూ.107 కోట్ల రుణమాఫీ వచ్చిందన్నారు. రాష్ట్రంలోనే అందోలు మొదటి స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల ముందు వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన విధంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం రుణమాఫీ చేస్తున్నామన్నారు. మరో 10 రోజుల్లో 1.50 లక్షల మాఫీ, ఆగస్టు 15 లోపు రూ.2 లక్షల మాఫీ చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 31 వేల కోట్లు రుణమాఫీ రైతులకు జరుగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేసేందుకు అహర్నిశలు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సంక్షేమం, రైతు భద్రత, రాష్ట్ర అభివృద్ధిపై ఇకముందు దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి పథంలోకి వచ్చేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం రైతులు శివయ్య, లచ్చమ్మలతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడించారు. రైతులిద్దరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు రైతు వేదిక ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, అడిషనల్ కలెక్టర్ మనోజ్, ఆర్డీవో పాండు, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వ్యవసాయ ఏడిఏ అరుణ, తహసిల్దార్ భాస్కర్ కుమార్, ఏవో విజయ రత్న, ఆక్సాని పల్లి పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, మాజీ ఎంపిటిసి కళాలి రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, డాకూరి శంకర్, కోరబోయిన నాగరాజు, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, నాయకులు డాకూరి వెంకటేశం, పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, చింతకుంట శివ, కొత్త శ్రీనివాస్, అజయ్, సంజీవయ్య, జగన్మోహన్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మల్లప్పలు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవ తెలంగాణ-చౌటకూర్

రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు చౌటకూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎస్సీలకు-08, ఎస్టీలకు -03, బీసీలకు -18,మైనార్టీలకు-02 మొత్తం 31 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ అనుదీప్, ఆర్ఐలు నాగరాజు, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, మాజీ సిడిసి చైర్మన్ సుభాష్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రామగౌడ్, మండల మైనార్టీ ఉపాధ్యక్షుడు కైసర్, గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కల రమేష్, ఉపాధ్యక్షుడు ఆబేద్, ప్రధాన కార్యదర్శి ఆగమయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు డప్పు శంకర్, సీనియర్ నాయకులు పార్కల రామ్ రెడ్డి, చక్రియల్ మల్లారెడ్డి, బొమ్మ రెడ్డి గూడెం మాజీ సర్పంచ్ రఘునాయక్, గణపతి, కోడూరి రామస్వామి, దానంపల్లి సుధాకర్, సంజయ్, పంతులు శ్రీనివాస్, చెన్నయ్య,కరుణాకర్, చక్రపాణి, మనోజ్, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

2వ రోజు రిలే నిరాహారదీక్షలు



నవతెలంగాణ-జహీరాబాద్

అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్‌ను తక్షణమే పెంచాలని సీఐటీయూ పట్టణ కమిటీ సభ్యురాలు నందమ్మ డిమాండ్ చేశారు. గురువారం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వం పెంచకుండా నిర్లక్ష్యం చేయటం సరైంది కాదని తక్షణమే టీచర్స్‌కు రూ.2 లక్షలు, హెల్పర్స్ కు రూ. 1లక్షలు ఇవ్వాలని సీఐటీయూ పట్టణ కమిటీ సభ్యురాలు నందమ్మ డిమాండ్ చేశారు. 2వ రోజు రిలే దీక్షలు ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకలు విజయ లక్ష్మీ సుగుణమ్మ తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న చింత సాయి



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవి తమ్ముడి వివాహ వేడుకల్లో చింతా సాయి నాథ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ పాండు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఫయుం, ఎర్రోళ్ల రవి, మాజీ ఎంపీటీసీ శామ్ ,రామప్ప , శేఖర్, మాజీ సర్పంచ్ రుక్మొదిన్, మాజీ సర్పంచ్ ప్రకాశ్ ,సత్యనందం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వనమహోత్సవం



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్‌లోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థులతో పాఠశాల అధ్యాపకులు కలిసి మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిఒక్కరు ఒక్కొక్క మొక్కను పాఠశాలకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వెలువడుతున్న కాలుష్యం నుంచి మనం విముక్తి పొందడానికి భావి తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థులకు మొక్కలు ఎలా నాటాలి, వాటి అవశ్యకత ఏంటి, వాటి ఉపయోగాలు ఏంటి అని వాళ్ళకు తెలియజేశారు. అలాగే విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెల్లరేషన్ కార్డు ఇతర అంశాలు ప్రామాణికంగా ప్రకటించడంపై రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు షరతులు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు.ప్రభుత్వానికి రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పై ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు, కౌలు రైతుల పెట్టుబడి సహాయం, అన్నదాతలకు ఏటా రూ.12 వేల పంపిణీ, ధరణి సమస్యలకు నోచుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ మోసాలకు భవిష్యత్తులో రైతులు గుణపాఠం చెప్తారన్నారు.

కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో పలు ప్రాంతాల్లో కుక్కలు విపరీతంగా తిరుగుతున్నాయని, కుక్కల బెడదతో ప్రజలకు, పిల్లలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే ఈ సమస్యను నుంచి ప్రజలను కాపాడాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్ కోరారు. గురువారం ఈ సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్‌కి సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ రోడ్లపై విపరీతంగా కుక్కలు తిరగడంతో పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ప్రజలు తిరగడానికి ఇబ్బందిగా ఉందని తక్షణమే స్వైర విహారం చేస్తున్న కుక్కలను నివారించి సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన కమిషనర్ వెంటనే ఈ సమస్య పరిష్కారానికి, కుక్కలు స్వైర విహారం చేయకుండా చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్ సంధ్యను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేష్, తిరుపతి, ముజాహిద్, రాజేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

23న తూర్పు గౌని ముదిరాజ్ సంఘం బోనాలు


17 వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు



నవతెలంగాణ-జోగిపేట

తూర్పు గౌని ముదిరాజ్ సంఘం మహంకాళి బోనాల ఉత్సవాలు ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు తెలిపారు. గురువారం స్థానిక తూర్పు గౌని ముదిరాజ్ సంఘంలో సభ్యులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రతి ఇంటి నుంచి బోనాల ఊరేగింపు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు డిబి. నాగభూషణం, జుట్టు పాండు, శివయ్య,. కొత్త శ్రీనివాస్, అల్లే శ్రీకాంత్, ధర్మేందర్,.జంగిలి వెంకన్న, సాయిబాబా, వెంకన్న. అంతం దానయ్య. చాపల సత్యం. పిట్ల చంద్రం, అంతం శ్రీనివాస్, ఆరిగే ప్రకాశం సాయి. చరణ్. రాము. తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం అంగడి ఏర్పాటుకై సీపీఐ సంతకాల సేకరణ



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రతి ఆదివారం బాగారెడ్డి పల్లె రోడ్డుపై అంగడి నిర్వహించాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం సంతకాల సేకరణ చేపట్టినట్లు సీపీఐ డివిజన్ కార్యదర్శి కే.నర్సింలు తెలిపారు. పట్టణంలోని రైల్వే అండర్ బ్రిజ్ నుంచి ఆదర్శవిద్యాలయం స్కూల్ రోడులో ఆదివారం అంగడి ఏర్పాటు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో షాప్ టూ షాప్, బాగారెడ్డిపల్లి, శాంతినగర్, హమాలి కలోని, ఐడిఎస్ఎంటి కలోని , బాగారెడ్డినగర్, గాంధీనగర్, రాంనగర్, సంతోష్ నగర్, రచన పెట్ కలోని, కాంతారెడ్డి కలోని, బస్తీవాసులు ఆదివారం అంగడి నిర్వహించాలని గురువారం బస్తీలోని ప్రజలు సంతకాల సేకరణ నిర్వయించారు. జహీరాబాద్ పట్టణం రోజు రోజుకు విస్తరిస్తూ ఉందని లక్ష జనాభా ఉన్న పట్టణంలో నాలుగు అంగడిలు నిర్వహిస్తున్నారు. కానీ ప్రజలకు అవి సరిపోవడం లేదని సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సింలు తెలిపారు. గురు, శుక్రవారం అంగడిలకు పోవాలంటే 1 కిలో మీటర్ పోవాలని, శనివారం అంగడికి పోవాలంటే 1.5కిలో మీటర్ పోవాలన్నారు. సోమవారం అంగడి పోవాలంటే ఆకతాయిలతో స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారు. మరి రోజు వారీ పనులకు వెళ్లే ప్రజలు ఉదయం తొమ్మిది గంటలకు పోయి సాయంత్రం ఆరు గంటలకు పనుల నుంచి వస్తారని, వారు వచ్చే సరికి అంగడి అయిపోతుందన్నారు. అందుకని రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి ఆదర్శ విద్యాలయం స్కూల్ వరకు ఆరోడ్డులో ఆదివారం ఎటువంటి ట్రాఫిక్ ఉండదు, ఏ ఇబ్బంది ఉండదన్నారు. అక్కడ అంగడి నిర్వహించి నట్లు అయితే ఆరేడు కాలనీల ప్రజలకు, దుకాణాల వారికి, రోజు వారీ వ్యాపారస్తులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో. ఏసురత్నం, పి.నర్సిములు, పెంటన్న, అర్జున్, విశ్వనాథ్, ఇర్ఫాన్. నాగమణి, అమృతమ్మ, లక్ష్మమ్మ, శోభరణి, పద్మమ్మ. స్వరూప, నవీన, సుక్కమ్మ, సుశీలమ్మ, అణుశమ్మ, బాలమ్మ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా

- ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి
- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ల ముందు ఆశ వర్కర్ల ధర్నా







నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కొత్తగా ప్రవేశ పరీక్ష పెట్టే విధానం రద్దు చేయాలని, ఫిక్స్ వేతనం 18000 నిర్ణయించాలని, బీసీజీ సర్వే నిలిపివేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంను కొత్తగా ప్రవేశపరీక్ష పెట్టాలని ప్రయత్నం చేస్తే ఆశ కార్యకర్తలు తిరగబడి ఆ ప్రయత్నాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఆశా కార్యకర్తలకు ప్రవేశ పరీక్ష పెట్టాలని ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. దీనితోపాటు రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా జిల్లాలో ప్రయోగాత్మకంగా బీసీజీ సర్వే పేరుతో కొత్త సంస్కరణ తీసుకురావడం జరుగుతోందన్నారు. ఈ ప్రవేశ పరీక్ష పెట్టడం వల్ల ఆశా కార్యకర్తల్లో భయాందోళనలకు గురవుతున్నారన్నారు. ఉద్యోగులను తొలగించే విధంగా ఈ పద్ధతి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ఎగ్జామ్ వల్ల వీరికి ప్రమోషన్స్ గాని ఏఎన్ఎం వెయిట్ గాని ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అలాంటి విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ బీసీజి సర్వేకు ఒక రూపాయి కూడా పారితోషికం ఇవ్వడం లేదన్నారు. అదనంగా జిరాక్స్ ఖర్చులు కూడా ఆశా కార్యకర్తలు భరించేలా చూస్తున్నారు కాబట్టి పారితోషకం లేని బీసీజి సర్వే ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ప్రతినెల రెండో తేదీన జీతాలు ఇచ్చేది ప్రస్తుత ప్రభుత్వం రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలు ఇవ్వడం, నెలలో 15 నుంచి 20 తారీకు లోపు జీతాలు ఇవ్వడం జరుగుతున్నది అని అన్నారు. దీనివల్ల ఆశా కార్యకర్తలకు ఆర్థిక సమస్యలు వస్తున్నాయి కాబట్టి ప్రతినెల రెండవ తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18000 నిర్ణయం చేస్తామని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ హామీని వెంటనే నెరవేర్చాలని కోరారు. గత సమ్మె సందర్భంగా ఆశా కార్యకర్తలకు ప్రమాద భీమా సౌకర్యం రూ.50 లక్షల రూపాయలు, మట్టి ఖర్చులు 50,000 ఇవ్వాలని వెంటనే సర్క్యులర్ విడుదల చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాబురావు,ఆశ యూనియన్నాయకులు వరలక్ష్మి సునీత రజిత తుల్జామా, ప్రశాంతి, లక్ష్మీనరసమ్మ ప్రసన్న, సునీత, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

ఆశా వర్కర్లకు నెలకు 18 వేల జీతం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి ఎస్ మహిపాల్ డిమాండ్ చేశారు. గురువారం ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఏ ఆఫీస్‌లో వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించి ఆఫీసులో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు 15 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఈ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయడం లేదన్నారు .రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చి కనీస వేతనం ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలనీ, ఎగ్జామ్స్ పద్ధతిని, స్పుటమ్ టెస్టులు ఆశాలతో చేయించే విధానం, ఏఎంసి టార్గెట్స్ రద్దు చేయాలని, తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జహీరాబాద్ క్లస్టర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశిరేఖ, శశికళ, ఉపాధ్యక్షులు నందమ్మా, నాయకులు శ్యామల, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట

ఆశా కార్యకర్తల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నివాసంలో పిఏకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ. 18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఎంసీతో సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలని బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఆశల సమస్యలు పరిష్కరించాలని లేనిచో 22వ తేదిన కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు గంగమని, లక్ష్మి, సంతోష, రజిత, తులసమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు సరే రోడ్ల పరిస్థితి ఏంటి...?

- రాత్రి వేళల్లో కార్మికులు విధులకు వెళ్లాలంటే జంకుతున్నారు
- బూచినెల్లి ఇండస్ట్రియల్ పార్కులో దెబ్బతిన్న రోడ్లు, లైట్లు
- తక్షణమే కొత్త రోడ్లు, స్ట్రీట్ లైట్ వేయాలి
- సీఐటీయూ క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లోని బూచినేల్లి ఇండస్ట్రియల్ పార్కులో ఉన్న రోడ్లు పూర్తిగా దెబ్బ తినడంతో కార్మికులు నైట్ షిఫ్ట్ డ్యూటీలకు వెళ్లాలంటే జంకుతున్నారు. గురువారం జహీరాబాద్ మండలంలోని బూచి నెల్లి గ్రామ పరిధిలో గల ఇండస్ట్రియల్ పార్క్ నందు రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారడంతో కార్మికులు పరిశ్రమల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నపాటి వర్షం పడ్డా గుంతలలో వర్షం నీరు చేరి గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇండస్ట్రియల్ పార్క్ నందు సుమారు 15 నుంచి 20 పరిశ్రమలు, నూనె మిల్లులు ఉన్నాయి. అనుదినం వేలాది సంఖ్యలో కార్మికులు విధులు నిర్వహించేందుకు వెళుతున్నారు. పరిశ్రమల్లో తయారైన ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు రోజు వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసిన ఒక ఆయిల్ మిల్ పరిశ్రమకు అనునిత్యం వందల సంఖ్యలో మోతాదుకు మించి వాహనాల్లో ఉత్పత్తులను కట్టెలను బొగ్గులు తరలించడంతో తరచుగా రోడ్లు గుంతల మయంగా మారుతున్నాయని ప్రయాణికులు తెలిపారు. బూచి నెల్లి, బూడిదిపాడు తూముకుంట గ్రామాల నుంచి వచ్చిపోయే ప్రయాణికులు కూడా రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో తరచూ ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకు నూనె మిల్లు యాజమాన్యానికి కుర్బీతం గ్రామానికి చెందిన యువకులు పలు సూచనలు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు అయినప్పటికీ యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తూ మోతాదుకు మించిన వాహనాలను తీసుకురావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై మోకాలు లోతు వరకు గుంతలు పడడంతో చిన్నపాటి వర్షం పడితే చాలు గుంతల్లో మొత్తం నీళ్లు నిండిపోవడంతో ద్విచక్ర వాహనదారులు పడి తీవ్ర గాయాలకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణమే రోడ్లను మరమ్మత్తు చేసి విధి దీపాలను వేయాలని కోరుతున్నారు. టీఎస్ఐసి అధికారుల నిర్లక్ష్యమే కార్మికుల పట్ల శాపంగా మారుతుంది. పరిశ్రమలు పూర్తిస్థాయిలో ఏర్పాటై పరిశ్రమల నిర్వాహకులకు మౌలిక సదుపాయాలు కల్పించిన బాధ్యత తీసుకున్న టి.ఎస్.ఐ.సి అధికారులు కనీసం రోడ్లనైనా బాగు చేయకపోవడంతో, అగ్రిమెంట్ చేస్తున్నటువంటి పరిశ్రమలు సైతం తమ పనులను ప్రారంభించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసిన రోడ్లే

సీఐటీయూ క్లస్టర్ కన్వీనర్ మహిపాల్

రోడ్లకు మరమ్మతులు చేయాలి లేదా కొత్త రోడ్లు వేయాలని, స్ట్రీట్ లైట్లు లేవని తక్షణమే స్ట్రీట్ లైట్లు వేయాలని సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్ మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో తాము కూడా రోడ్లను మరమ్మత్తు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇండస్ట్రియల్ ఏరియాలో రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో పరిశ్రమలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు డ్యూటీలకు పోయే సందర్భాల్లో ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఆయినా టీజీఐఐసి అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైన పద్ధతి కాదు. తక్షణమే మరమ్మతులు చేయాలని, లేదా కొత్త రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు.

కార్మికుల గోడు పట్టదా

సీఐటీయూ క్లస్టర్ కమిటీ సభ్యులు రాజిరెడ్డి

రోడ్లు స్ట్రీట్ లైట్లు లేక కార్మికులు పెద్ద ఎత్తున ఇబ్బంది పడుతున్నారు. కార్మికుల గోడు పట్టించుకున్న పాపాన పాలకులు లేకపోవడం సమంజసం కాదు. కార్మికుల గోడును తక్షణమే పట్టించుకుని రోడ్లు బాగు చేయకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తాం.

రైతుల పక్షాన నిలిచేది గాంధీ కుటుంబమే

- మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్



నవతెలంగాణ-జహీరాబాద్

రైతుల పక్షాన నిలిచేది గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీయేనని మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. రైతు రుణామాఫీ చేపట్టనున్న సందర్భంగా మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో తొంబైతొమ్మిది శాతం మంది రైతులకు రుణ మాఫీ జరుగుతుందన్నారు. దేశానికి వెన్నెముక అయిన అన్నదాతను వెన్నుదన్నుగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు .ఆగస్టు 15వ తేదీ లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నారన్నారు. నెల రోజులు ముందుగానే హామీని నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందన్నారు. రుణ మాఫీకి ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం సహకరించక పోయినా రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు. పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరుగుతుందన్నారు. ఎవరికైనా జరగకపోతే మండలాల వారీగా తమ పార్టీ మండల అధ్యక్షులను సంప్రదిస్తే వారి సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ రైతాంగం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి , మక్సుద్ , ఉగ్గెల్లి రాములు , కిషన్ పవర్, మాజీ వైస్ చైర్మన్ మురళి కృష్ణ గౌడ్, ఖాజామీయ తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రైతులకు రుణమాఫీ కాంగ్రెస్‌కే సాధ్యం

- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే పట్ల సంజీవరెడ్డి అన్నారు.. గురువారం నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సంబరాలు రైతులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి పాల్గొని ఎడ్ల బండ్లలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జుక్కల్ గ్రామంలోని రైతు వేదికలో రైతులతో కలిసి ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ తిలకించారు. అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయాన్ని భ్రష్టుపట్టించారని కానీ మా ప్రభుత్వం రైతులను ఆదుకునే ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడేసారని, రాష్ట్రాన్ని ఒక దారిలో పెట్టడానికి రాత్రి పగలు నాయకులందరూ కష్టపడుతున్నారన్నారు. అర్థం పర్థం లేని మాటలు మానుకోవాలని ప్రతిపక్షాలకు చురకలు అంటించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి,అగ్రికల్చర్ ఏవో, ఎడి ఎ, మున్సిపల్ చైర్మన్ ఆనందస్వరూప్ షేట్కార్ , వైస్ చైర్మన్ ధరమ్ శంకర్ సెట్, తాహెర్, రమేష్ చౌహన్ గారు , మాజీ పార్లమెంటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షలు వినోద్ పటేల్, కౌన్సిలర్ లు హన్మాండ్లు , రాజేష్, ముదిరాజ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

రైతు రుణమాఫీపై హర్షం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజయ్య



నవతెలంగాణ-రాయికోడ్

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని మాజీ జెడ్పిటిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజయ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని రైతు వేదికలో నిర్వహించిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండి రైతన్నలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వన్నారు. రైతులకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున పాటిల్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పటేల్, మండల సీనియర్ నాయకులు బసవరాజ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యేసయ్య, మాజీ సర్పంచ్ కు కేదార్నాథ్ పాటిల్, శ్రీనివాసరెడ్డి, సతీష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2ను వాయిదా వేయాలి

- నిరుద్యోగులపై పోలీసుల నిర్బంధం ఆపాలి
- డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రూప్స్ టు ఎగ్జామ్స్ వాయిదా వేసి పోస్టుల సంఖ్యను పెంచి భర్తీ చేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులు పెంచి గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలన్నారు. డీఎస్సీ ఎగ్జామ్స్ రాస్తున్న వారిలో గ్రూప్ 2 కూడా అప్లై చేసుకున్న వందలాదిమంది అభ్యర్థులు ఉన్నారన్నారు. గ్రూప్-2 గ్రూప్ 3 పోస్టుల సంఖ్యను పెంచి గ్రూప్-టు పరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేయాలన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ను ప్రకటించాలని కోరారు. నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వ పరిపాలన సాగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ వాణి, జిల్లా నాయకులు రవి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివ, ప్రశాంత్, నాయకులు రమేష్, రాజు, భాను, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మిన్నంటిన రైతు రుణమాఫీ సంబరాలు

నవతెలంగాణ-వట్ పల్లి

మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంబరాలు మిన్నంటాయి. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కాంగ్రెస్ మండల. పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి మండల వ్యవసాయ అధికారి రమేష్ చౌహన్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సంబరాలను ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారన్నారు. దాంట్లో భాగంగానే లక్ష రూపాయల రుణమాఫీని ప్రకటించి నేరుగా లక్ష రూపాయలను రైతు ఖాతాలోనికి జమ చేసినట్టు తెలిపారు. అందుకే రైతు రుణమాఫీ రోజునే రైతు సంబరాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే మరో లక్ష రూపాయల రుణమాఫీని కూడాప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పత్రి అపర్ణ,ఉమ్మడి రేగోడు మండల మాజీ ఎంపీపీ పత్రి విట్టల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సంగారెడ్డి, గోపాల్ రెడ్డి, గోపాల్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
3
మెదక్
శుక్రవారం | 19 జూలై 2024 | www.navatelangana.com

మొక్కలను విరివిగా నాటాలి

- ఇన్చార్జ్ ఎంపీడీవో రియాజుద్దీన్

నవ తెలంగాణ-టేక్మాల్



చెట్లను విరివిగా నాటి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని మండల అభివృద్ధి అధికారి రియాజుద్దీన్ అన్నారు. గురువారం టేక్మాల్ లో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి మనిషి తన జీవితకాలంలో ఐదు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని చెప్పారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో మొక్కలు నాటితే వాటి సంరక్షణ కోసం డబ్బులు మంజూరు చేస్తామని చెప్పారు మామిడి మొక్కలు నాటితే, వాటి నిర్వహణ కోసం ఉపాధి కూలీల ద్వారా నిర్వహణ చేపడతామని ఏపీవో పౌలు అన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు రాములు, పెంటయ్య, లు ఉన్నారు

కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



మెదక్ జిల్లాకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మెదక్ జిల్లా శాంతిభద్రతలకు పరిరక్షించడంలో కింది స్థాయి అధికారులను సమన్వయం చేస్తూ ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపడతామని తెలిపారు.

భూమికి బదులు భూమి ఇచ్చిన తర్వాతే సర్వే చేయాలి

నవతెలంగాణ-నర్సాపూర్



భూమికి బదులు భూమి ఇచ్చిన తర్వాతే రీజినల్ రింగ్ రోడ్డు సర్వే చేయాలని గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో త్రిబుల్ ఆర్ సర్వేకు వచ్చిన అధికారులను రైతులు అడ్డగించారు. దీంతో రెండు గంటలపాటు రైతులకు, అధికారులకు మధ్య వాగ్వివాదం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్‌లో భూములు పోతున్న తమకు భూములకు బదులుగా భూములు ఇవ్వకుండా ఎలా సర్వే చేస్తారన అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే తమ గ్రామానికి చెందిన వ్యవసాయ భూములు కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి. కొండపోచమ్మ కాలువకు పోయాయని అన్నారు. ఉన్న భూములు కూడా త్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణంలో పోతే తము బతికేదెట్ల అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, సిఐ జాన్ రెడ్డి, ఎస్సై పుష్ప రాజ్ లు, రైతులకు నచ్చ చెప్పాలని ప్రయత్నించిన రైతులు వినకపోవడంతో సర్వేకు వచ్చిన అధికారులు సర్వే చేయకుండా వెనుదిరిగి వెళ్ళిపోయారు.

నస్కల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలో త్రిబుల్ ఐటీకి ఎంపిక

నవతెలంగాణ-నిజాంపేట్



మండల పరిధిలోని నస్కల్ గ్రామనికి చెందిన వై సుదిష్ణ, బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైనందున విద్యార్థిని వై.సుదిష్ణకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యం రెడ్డి, ఉపాధ్యాయులు దుర్గయ్య శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ కుమార్, రమేష్, నరసింహారెడ్డి, ఫాతిమా, సురేందర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీపై సామాజిక తనిఖీ

- డీపీఆర్‌ఓ శ్రీనివాస్

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీపీఆర్‌ఓ శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పనులకై రూపాయలు రెండు కోట్ల 87 లక్షల 34 వేలు కేటాయించారు. వందరోజుల పనిలో భాగంగా ఉపాధి కూలీల హాజరు శాతంలో లోపాలు జరుగుతున్నాయి. వాటిని సరి చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఉపాధి హామీ పనుల గూర్చి కొత్తగా చేరేవారికి జాబ్ కార్డు 15 రోజుల్లో అందజేసి వారికి పని కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఏపీడీ రంగాచారి, ఎస్‌టీఎం దత్తు, హెచ్ఆర్ రాజేందర్, డీవీపీ సంపత్, ఎస్ఆర్‌పీ రమేష్, ఎంపీ ఓ రాజేందర్, శ్రీనివాస్, టీఏలు, దేమే శశిరేఖ, మమత, రవితేజ, ఆయా గ్రామాల కార్యదర్శులు ఆరీఫ్ హుస్సేన్, నర్సింలు, ప్రశాంత్ గౌడ్, యాదవ లక్ష్మి, మమత, నరసింహారెడ్డి, భాగ్యలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు తిరుమలి, బాలరాజ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చరిత్రత్మక నిర్ణయం

- సీనియర్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-చిలిపిచేడ్



రైతుకు అండగా నిలవాలని దృఢ సంకల్పంతో రైతులకు రుణ విముక్తి కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చరిత్రత్మక మని చిలిపిచేడ్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ఒకేసారి మొదటి విడతలో లక్ష రూపాయల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంని ఆయన అన్నారు. నాడు వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకేసారి రుణమాఫీ చేశారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హయంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం సంతోషకరమన్నారు. ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ రైతులకు వర్తిస్తుందని కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదన్నారు. ఆగస్టు 15 కంటే నెల రోజులు ముందే హామీని అమలు చేసి నిబద్ధతను కాంగ్రెస్ ప్రభుత్వం చాటు కుందన్నారు కేసీఆర్ హయంలో బ్యాంకుల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేశారు, బ్యాంకులలో ఈ రైతుకు లబ్ధి చేకూరాలేదని ఏకకాలంలో రుణమాఫీ కాలేదని, రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లించలేక రైతుల రుణభారం పెరిగిందన్నారు. ఇప్పటికైనా రైతులు కాంగ్రెస్తోనే ఉంటారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఆయన అన్నారు.

ముదిరాజులను బీసీఏలోకి మార్చాలి


- అధ్యక్షు కందిపల్లి మానయ్య

నవతెలంగాణ-టేక్మాల్



అన్ని రంగాలలో వెనుకబడిన ముదిరాజులను బీసీ,డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షు కందిపల్లి మానయ్య అన్నారు. గురువారం టేక్మాల్ తహశీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందించిన అనంతరం మాట్లాడారు. సామాజికంగా ఆర్థికంగా తరతరాలుగా దోపిడీకి గురి అవుతున్న ముదిరాజులను ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు .ముదిరాజులు జనాభాలో సగభాగం ఉన్నప్పటికిని వారి బాగోగులు పట్టించుకున్న వారే లేరన్నారు. ముదిరాజులను చూస్తున్నారు తప్ప వారి అభివృద్ధి కోసం పాటుపడడం లేదన్నారు. కులవృత్తులను ప్రోత్సహిస్తామని చేప పిల్లలను పంపిణీ చేసి వాటిపై హక్కులను కాలరాస్తున్నారు. సొంత ఇల్లు లేని ముదిరాజులు ఉన్నారని వారికి భూములు ఇచ్చి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. చేపలు అమ్ముకోవడానికి ట్రాన్స్పోర్ట్ సౌకర్యంతో పాటు మోపెడ్లు, పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భవాని అంజయ్య, భాగయ్య తంపులూరు నర్సింలు, రాజు, శంకరయ్య ఉన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి



అభయ హస్తంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏలో చేర్చాలని గురువారం ముదిరాజ్ మహాసభ సభ్యులు కౌడిపల్లి తహసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ ప్రభుత్వం కో ఆపరేటివ్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. చెరువుకుంటలపై మత్స్య సంపదపై ముదిరాజ్, గంగపుత్ర కులాలకు హక్కులు ఉండే విధంగా చూడాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ మత్స్యకారులకు ఆసరా పెన్షన్ ఇవ్వాలన్నారు. విద్యలో వెనకబడి ఉన్న ముదిరాజులకు ప్రభుత్వం ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేసి విద్య అందించాలన్నారు. రాజకీయరంగంలో ముదిరాజ్ ప్రాతినిధ్యం పెరగడానికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు గాండ్ల కృష్ణ, ఉపాధ్యక్షుడు రాజు, మల్లేశం, కుమార్, అశోక్, సాయికిరణ్, మహిపాల్, చంద్రశేఖర్, విటల్ తదితరులున్నారు.

అమ్మ మాట అంగన్వాడి బాట

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గురువారం నాడు అంగన్వాడి మూడవ సెంటర్ పిల్లల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ రాజమణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయ జయమ్మ , ఈ కార్యక్రమంలో పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

రైతుకు రుణమాఫీ అందేలా పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు, గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీ పై బ్యాంకు కంట్రోలర్స్ బ్యాంకు మేనేజర్ తో గూగుల్ మీట్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా, వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌లి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న 45 వేల 882 మంది రైతుల241.82 కోట్ల రూపాయల రుణాల సొమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. మొదటి దశలో జరుగుతున్న రుణమాఫీ లబ్ధిదారుల జాబితా, పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితాతో లీడ్ బ్యాంకు మేనేజర్ బ్యాంకు వారీగా రీకన్సైల్ చేయాలని, లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు పూర్తి స్థాయిలో బ్యాంకులు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 12.12.2018 తేదీన లేదా ఆ తర్వాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు 09.12.2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని, వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకుల ద్వారా రైతులు చేసిన రుణాలను సైతం ప్రభుత్వం మాఫీ చేస్తుందని, ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ సొమ్ము వినియోగంపై, ఫెయిల్డ్ ట్రాన్సాక్షన్ వివరాలు ప్రతిరోజు రిపోర్టును అధికారులు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ తరపున సీనియర్ అధికారిని జిల్లాలో రుణమాఫీ గురించి వివరాలు అధికారిగా కేటాయించి ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము సాఫీగా



రైతులకు చేరేలా చూడాలని, ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సంబంధిత వచ్చే ఫిర్యాదులను 30 రోజులలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ ఎల్ డి ఎం, నరసింహమూర్తి, బ్యాంకు కంట్రోలర్స్ బ్యాంక్ మేనేజర్లు, కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

రైతుల మధ్యలో కలెక్టర్

నవతెలంగాణ-కౌడిపల్లి



రైతుల మధ్యలో కూర్చొని సీఎం రుణమాఫీ కార్యక్రమం వీక్షించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని రైతు వేదికలో నిర్వహించిన, రైతు రుణమాఫీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 45 వేల కుటుంబాలకు 48 వేల ఖాతాలు ఉండగా రూ.241 కోట్లు విడుదలయ్యాయి అన్నారు. మాఫీ అయిన వారికి ఫోన్ నెంబర్ ఆధారంగా ఎస్ఎంఎస్ వస్తుందన్నారు ఎలాంటి దిగాలు చెందవద్దన్నారు. 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న రుణాలు అన్ని మాఫీ అవుతాయన్నారు. ఇలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే పూర్తి వివరాలు ఇస్తారన్నారు. రుణాలు తీసుకున్న రైతులు పట్టా పాస్ బుక్, బ్యాంకులో ఖాతా ఉంటే చాలు ఎవరికైనా రుణం మాఫీ వస్తుందన్నారు. సాంకేతిక లోపంతో కొందరి పేర్లు రాకపోయినట్లయితే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంబంధిత వ్యవసాయ అధికా రులకు రాతపూర్వకంగా ఇస్తే అధికారులతో సంప్ర దింపులు జరిపి సమస్యలు పరిష్క రిస్తారని తెలిపారు. కొత్త లోన్ అప్లై చేసుకోవా లనుకుంటే వారికి ఉన్న భూవిస్తీర్ణం, పంటను బట్టి బ్యాంకు అధికారులను పట్టా పాస్ బుక్ తీసుకెళ్తే కొత్త రుణం ఇస్తారని తెలిపారు. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, ఎల్‌డిఎం నరసింహమూర్తి, కౌడిపల్లి ఏ డి ఏ పుణ్యవతి, వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్, మండల విస్తీర్ణ అధికారులు, దివ్య రాజశేఖర్ గౌడ్ బ్యాంక్ మేనేజర్ ప్రద్యుమ్నారెడ్డి, మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు రఘు పటేల్, దన్ సింగ్, పోచయ్య, మల్లేశం, కొండపురం రమేష్, కాగిత లక్ష్మణ్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక బస్టాండ్‌కు ర్యాలీగా వచ్చి టపాకాయలు పేలుస్తూ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఆశ వర్కర్లకు 18 వేల వేతనం ఇవ్వాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఆశ వర్కర్లకు పిక్సుడ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిమాండ్ చేస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో మెదక్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని క్యాంపు కార్యాలయ అధికారి నాగరాజుకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే నర్సమ్మ మాట్లాడుతూ ఆశ వర్కర్లు సమ్మె చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు పిక్సుడ్ వేతనం రూ.18వేలు, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చింది. ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని చెప్పింది. ఆశ వర్కర్ల అంశాలను పరిశీలించి ఒక నివేదికను తయారు చేసి అమలు చేస్తామన్నారు. హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మంజుల, లక్ష్మి, సావిత్రి, సుజాత, లావణ్య, ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - నర్సాపూర్

ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆశ వర్కర్లు సమ్మె చేస్తున్న సందర్భంలో ఫిక్స్ వేతనం 18 వేలు, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఇచ్చిన ఇచ్చిన హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. గ్రామాలలో అనేక సేవలు అందిస్తున్నాం ఆశా వర్కర్లను ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, ఆశా వర్కర్లు రేణుక, గోపమ్మ, మాధవి, లక్ష్మి , అంజలి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ సంబరాలు












నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రైతు వేదికలో గురువారం రైతు రుణమాఫీ పై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు రైతుల ఆధ్వర్యంలో పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రుణమాఫీ సాధ్యమవుతుందన్నారు. రుణమాఫీ కావడంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు వసంత సుగుణ, ఏఈఓ గణేష్, కావేరి, శ్రీలత, మాజీ ఎంపీపీ సిద్ధ రాములు, మారుతి, మహేందర్, వెంకటేష్ గౌడ్, అమర సేనా రెడ్డి, ఆకుల బాలయ్య, నరసింహారెడ్డి, నసీరుద్దీన్ .సత్యనారాయణ రెడ్డి, ముఖ్యం రెడ్డి, లక్ష్మా గౌడ్, జేల్లా లక్ష్మణ్, నస్కల్ వెంకట్, సులేమాన్, కాకి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-టేక్మాల్

మాట ఇచ్చింది అంటే అది నిలబెట్టుకునేదాకా నిద్రపోదు అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు. గురువారం టేక్మాల్ రైతు వేదిక వద్ద రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని దిగ్విజయవంతంగా రైతుల ఖాతాలోకి వేయడం అనేది గర్వించదగ్గ విషయం అన్నారు. రైతుల కంట్లో ఆనందం చూసుకోవడం కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా, మాఫీ చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, జిల్లా కోఆప్షన్ యూసుఫ్, జడ్పిటిసి సర్వెంట్ సరోజ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీజే విటల్ రెడ్డి, నాయకులు, శ్రీధర్ ఆచారి, కాంగ్రెస్ పట్టణ నాయకులు భక్తుల కిషోర్, కొండ రవి, చేత గిరి కిష్టయ్య, చందు, సత్యం, సామెల్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య,

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రైతుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం గురువారం నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేస్తామని హామీ మేరకే అమలు చేశారునితెలిపారు. మండలంలోని కూచన్ పల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమంలో మండలానికి చెందిన రైతులు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరశు రామ్ గౌడ్, బాలకిషన్ రావు, మహేందర్ రెడ్డి, అక్బర్, మొండి పద్మారావు,పోశెట్టి, అదిల్ పాషా, ఎంబరి రమేష్, రాము, శశికాంత్, కౌశిక్ రెడ్డి, భూమేష్, ప్రశాంత్, వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివాయపల్లి గ్రామ శివారులోని రైతు వేదికలు నిర్వహించిన రైతు రుణ మాఫీ సంబరాల్లో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు సాయంత్రం వరకు రైతులందరికీ లక్ష రూపాయలు రుణమాఫీ చేశారుని. ఆగస్టు 15వ తేదీలోపు ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసారాని ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణ మాఫీ మా ప్రభుత్వం చేసింది సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు, సురేందర్ రెడ్డి, నారా గౌడ్, అలుగుల సత్యనారాయణ, వేణుగోపాల్ గౌడ్, ఆర్యన్ సంతోష్ కుమార్, దాచ సంగమేశ్వర్, రాజేందర్ గౌడ్, బాసాడ రాజు, అంజిరెడ్డి, రాజునాయక్, అధిక సంఖ్యలో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయడంతో రైతులతో కలిసి నర్సాపూర్‌లో సంబరాలు చేసుకున్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ ర్యాలీగా ప్రధాన రోడ్డు గుండా కొనసాగుతూ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం దశలవారీగా రుణమాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సువాసిని రెడ్డి, మల్లేశం, సురేష్, నాయక్ నవీన్ గుప్తా, వెంకటరామిరెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతు వేదికల వద్ద అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు సంబరాలు చేసుకున్నారు.

నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల హామి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గురువారం లక్ష లోపు రైతుల రుణ మాఫీ సమావేశాన్ని టెలికాన్ఫరెన్స్ ద్వారా చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ అదనపు డైరెక్టర్, మండల నోడల్ అధికారి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారినిలు విజృంభణ, దివ్యల ఆధ్వర్యంలో ప్రత్యేక తెరను ఏర్పాటు చేసి మండల తహసీల్దార్ షేక్ కరీం, స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్, రైతులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్త రైతులు పాల్గొన్నారు. మండలంలో రుణ మాఫీ వల్ల నార్సింగి మండల కేంద్రం నుంచి 354, భీమ్ రావు పల్లి 40, నర్సంపల్లి 194, వల్లూరు 76, శంఖాపూర్ 220, శేరిపల్లి 137, జప్తి శివునూర్ 162 మొత్తం మీద మండల వ్యాప్తంగా 1183 రైతులు రుణ మాఫీ లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షుడు రఫీఖ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, టీపీసిసి సేవ దళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ బాఖర్, నాయకులు చాంద్ పాషా, షఫీ, లక్ష్మి నరసింహ, మోతీలాల్, శంకర్ నాయక్, రాజేశ్వర్ గౌడ్, చందూ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు విజయనిర్మల పాల్గొన్నారు. గురువారం మండల కేంద్రంలోని కూచన్ పల్లి రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనాపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, మండల ఏఈఓ ను భార్గవ్, ప్రశాంత్, రాకేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- వెల్దుర్తి

రైతు రుణమాఫీకి సంబంధించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా భవన్‌లో మాట్లాడిన సందర్భంగా గురువారం ఒక లక్ష వరకు రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం నేరుగా రైతుల ఖాతాలోనే జమ చేస్తామనడం ఈ నెలాఖరులోగా రెండోదఫా లక్షన్నర వరకు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామన్న సందర్భంగా ప్రభుత్వ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్తపరుస్తూ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ శ్రేణులు అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, తలారి మల్లేష్, సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి మాట్లాడారు 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ అంశాన్ని గడపగడపకు తీసుకువెళ్తామన్నారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటుచేసిన సీఎం రేవంత్ రెడ్డి కాన్ఫరెన్స్ మండలంలోని రైతులు వ్యవసాయ అధికారులు ప్రజాప్రతినిధులు తిలకించి సంబరాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్ పోతిరెడ్డి, శ్రీనివాస్ నూతనంగా చేరిన నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని చిలిపిచేడ్ రైతువేదిక వద్ద రైతులు వీడియో కాన్ఫరెన్స్‌లో గురువారం పాల్గొన్నారు. అనంతరం రైతులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఏకకాలంలో రుణమాఫీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. బ్యాంకులో చుట్టూ తిరగకుండా ఏకకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మనోహరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేరుస్తుందని రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని పార్టీ రాష్ట్ర నాయకులు గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు చిట్కుల్ మహిపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీ హామీలో బాగంగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల ఖాతాల్లో రుణమాఫీని జమచేస్తుండడంతో రైతులు సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మనోహరాబాద్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పార్టీ నాయకులు పాలాభిషేకాన్ని చేశారు. అనంతరం బారీ బైక్ ర్యాలీగా స్థానిక రైతు వేదికకు తరలివెళ్లారు.అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ కౌశికారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, ర్యాకల కృష్ణాగౌడ్, ఏవో స్రవంతి, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, లద్దిపేర్ల శ్రీనివాస్‌గౌడ్, ఏఈవోలు సచిన్, నరేందర్‌గౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో రైతులు నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సిద్దిపేట

4

శుక్రవారం | 19 జులై 2024 | www.navatelangana.com

రోడ్లను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు



నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వంలో చేపట్టిన సీసీ రోడ్ల పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు గురువారం పరిశీలన చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో పార్సి గుంట, రాజీవ్ పార్క్ సమీపంలో ఉన్న రాజిరెడ్డి పల్లె గ్రామానికి వెళ్లే రోడ్డు ను వారు పరిశీలించారు. రోడ్డు నాణ్యత తదితర విషయాలను ల్యాబ్‌లో వాటిని పరిశీలన చేస్తామని అధికారులు శ్రీకాంత్, వినయ్ రాజు అన్నారు. ఈ రోడ్డుకు రూ.కోటికి పైగా నిధులు ఖర్చుపెట్టి చేపట్టినట్టు రాజిరెడ్డిపల్లి గ్రామస్తులు క్వాలిటీ కంట్రోల్ అధికారుల దృష్టికి తీసుకుపోయారు. మొదటగా రూ.59 లక్షల నిధులు ఖర్చు చేయగా మరోసారి దాదాపుగా యాభై లక్షలు ఖర్చు చేసి రోడ్డు పూర్తి చేసినట్లు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకుపోయారు. రోడ్డు నాణ్యతను త్వరలోనే తీరుస్తామని అధికారులు గ్రామస్తులతో చెప్పారు. ఈ పరిశీలనలో స్థానిక కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి తోపాటు గ్రామస్తులు వీరేశం, మల్లయ్య, స్వామి తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




నవతెలంగాణ-మద్దూరు

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి, రుణమాఫీ చేయడం పట్ల జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి, చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, జిల్లా నాయకులు కామిడి జీవన్ రెడ్డి, జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డిల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి, మండలం ఉపాధ్యక్షులు ముస్యాల మనోహర్, కార్యదర్శి బూర్గు శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు గుండెగోని లలిత మల్లేశం, పిఎసిఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, శివయ్య, సురేష్, కూరెళ్ళ బాలయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు తాజ్ మహమ్మద్, ఇట్టబోయిన కనక చంద్రం, నీరటి కిషోర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రబచ్చల శ్రీకాంత్ గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

బాలుడి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లిన కుటుంబానికి పుత్రశోకం మిగిలిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, సీనియర్ నాయకుడు సుకురి లింగం, తుమ్మల బాలరాజులు అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన భరత్,లక్ష్మి దంపతుల కుమారుడు వీధి కుక్కల దాడిలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు పరామర్శించారు. పట్టణాల్లో, గ్రామాల్లో వీధి కుక్కలు, కోతులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి కుక్కలు, కోతుల బెడద నుంచి పరిష్కారం చూపాలన్నారు. వీధి కుక్కల దాడిలో మృతి చెందిన విహాన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించడంతోపాటు ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సల్లూరి మల్లేశం, సత్యనారాయణ, బాపురెడ్డి, రాధాకృష్ణ, బాబు పలువురు పాల్గొన్నారు.

హరీశ్‌రావు రాజీనామాకు సిద్ధంకావలి


- రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్



నవతెలంగాణ-గజ్వేల్: రైతు రుణమాఫీ విషయంలో హరీశ్ రావు చేసిన సవాలుకు సిద్ధంగా వుండి రాజీనామా చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ అన్నారు. గురువారం గజ్వేల్లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్దార్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు కు ముందే రుణమాఫీ విషయంలో ముందడుగు వేసిందని లక్షలోపు ఉన్న రుణాలకు గురువారం మాఫీ చేసిందని గుర్తు చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రాజీనామా చేసి స్పీకర్కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్కు ఉందని గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులు మర్చిపోవడం సిగ్గుచేటు అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి రైతులకు తెలంగాణలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రుణమాఫీ మీద అవగాహన లేదని విమర్శించారు. మాజీ మంత్రులు కూడా పూర్తి అవగాహనతో మాట్లాడాలని సూచించారు. కేసీఆర్ మాదిరిగా మాట ఇచ్చి తప్పే రకం కాంగ్రెస్కు లేదన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో హామీలు ఇచ్చి వెనుకకు తగ్గినట్లు గుర్తు చేశారు.గజ్వేల్ వ్యవసాయ సబ్ డివిజన్‌లో 8 వేలకు పైచిలుక రైతులకు రుణమాఫీ అవుతుందని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రాజు, రాములు గౌడ్, సమీర్, నాగరాజ్ గౌడ్, సురేష్ తదితరులున్నారు.

సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు

- కాంగ్రెస్ నాయకులు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్
- పార్టీ ఆదేశిస్తే వాచ్మెన్ పదవి అయినా చేస్తా
- రుణమాఫీ సందర్భంగా సంబరాలు




నవతెలంగాణ-సిద్దిపేట

రైతు రుణమాఫీ చేసిన ఈరోజు సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని, రాష్ట్రమంతటా పండగ వాతావరణం చోటుచేసుకుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మెన్ చక్రధర్ గౌడ్ అన్నారు. రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా వేములవాడ కమాన్ వద్ద టపాసులు కాల్చి, సీఎం చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం ప్రతిపక్షాలకు చెంప దెబ్బ లాంటిది అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తో సాధ్యమైన రుణమాఫీ నేడు రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందన్నారు. స్పీకర్ ఫార్మేట్‌లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తను మాట్లాడిన మాటలు తప్పయిందని, ముక్కు నేలకు రాయాలని కోరారు. తాను స్థాపించిన ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ కూడా రైతుల కోసం పనిచేశామని, బాధిత రైతు కుటుంబాలకు రూ.లక్ష చొప్పున సహాయం చేశామన్నారు. ఆ ప్రభుత్వం రైతులకు సహాయం చేస్తే జైలు పాలు చేసిందని, ఈ ప్రభుత్వం కాంగ్రెస్‌లో చేర్చుకొని, ఆహ్వానించిందన్నారు. హరీశ్ రావు మాటమీద నిలబడే వ్యక్తి కాదని, ఆయన రాజీనామా చేయాలని అన్నారు. పార్టీ ఆదేశిస్తే వాచ్మెన్ పదవి అయినా చేస్తానని అన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ శివప్ప మాట్లాడుతూ సీఎం ఆగస్టు 15వ తేదీలోపు రైతు రుణమాఫీ చేస్తాను అని చెప్పి, 25 రోజుల ముందే ఆ పనిని ప్రారంభించాడని, ప్రతిపక్షాలు విమర్శించడం మంచిది కాదన్నారు. అందరికీ ఆదర్శంగా సీఎం నిలిచాడని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అశోక్, శివప్రసాద్, గణేష్ పాల్గొన్నారు.

ముగిసిన ఆశాడి ఉత్సవాలు

- అనంతరం మహా అన్నదానం



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని భావానందపూర్‌లో గల పాండురంగ ఆశ్రమంలో 93 ఆషాడి ఉత్సవాలు గత మూడు రోజులుగా అంత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం అన్న పూజ నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు చాటల ద్వారా అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి భక్తులు వేలాది మంది విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించి, భక్తి పారయవశ్యంలో పాండురంగని దర్శించుకున్నారు.ఈ ఉత్సవాలకు మాధవనంద సరస్వతి స్వామి ముఖ్యాథితిగా హజరైయ్యారు.మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి అధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.ఆశ్రమ నిర్వహకులు, ఆలయ నిర్వాహకులు అప్పాల సత్యనారాయణ శర్మ, వితల శర్మ, రసరాజు శర్మ, మదునూరి వెంకటరామ శర్మ, మాధవ శర్మ రాధాపతి శర్మ, భావానంద శర్మ, శశిధర్ శర్మ, శ్రీధర్ శర్మ, గుండు శ్యాంసుందర్ శర్మ, తదితరులున్నారు.

జర్నలిస్టుల కాలనీ సమస్యల పరిష్కారంకు కృషి

- కమిషనర్ గోల్కొండ నర్సయ్య



నవతెలంగాణ-గజ్వేల్

ముట్రాజ్ పల్లి సమీపంలో ఉన్న జర్నలిస్టు కాలనీలో నెలకొన్న పారిశుధ్ధ సమస్యలను పరిష్కారంకు కృషి చేస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. గురువారం జర్నలిస్టుల కాలనీ ఆయన సందర్శించి పాత్రికేయుల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, గడ్డితో కాలనీ పూర్తిగా అశుభ్రతగా ఉందని వెంటనే తొలగించేందుకు మున్సిపల్ సిబ్బందికి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శుభ్రం చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఇటీవల కాలంలో అశుభ్రత వల్ల పాములు, విష సర్పాలు తిరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల కాలనీ కమిటీ తన దృష్టికి తీసుకొచ్చారని ఎలాంటి సమస్యలైనా పరిష్కారం కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీలో మురికి కాల్వలు శుభ్రం చేయిస్తామన్నారు. డ్రైనేజీ వ్యవస్థ కొంత ఇబ్బందిగా ఉందని తన దృష్టికి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీలో ఉన్న పార్కింగ్ స్థలంలో పెరిగిన గ్రాస్‌ను ఇతర మొక్కలను తొలగిస్తామని చెప్పారు. కాలనీలో చెత్తాచెదారం పూర్తిగా తొలగించేందుకు ప్రత్యేకంగా సూపర్వైజర్ను అక్కడ ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా పనులు ప్రారంభం వరకు కమిషనర్ గోల్కొండ నరసయ్య జర్నలిస్టులతో కలిసి ఉన్నారు. ప్రతి ఒక్కరి ఇల్లు శుభ్రం చేసుకోవాలని వ్యక్తిగత శుభ్రం చాలా మంచిదన్నారు. మొక్కలు అవసరమైన చోట నాటిస్తామని, మొక్కల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులకు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సెక్షన్ అధికారి శ్రీధర్ రెడ్డి, జర్నలిస్ట్ కాలనీ కమిటీ సభ్యులు సురేందర్, కిరణ్, నాయిని యాదగిరి, లక్ష్మాచారి, పులి బాలచంద్రం, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.



మద్దూరు మండలంలో వరుస దొంగతనాలు




- దేవాలయాలని టార్గెట్ చేస్తున్న దొంగలు
- నిఘా వైఫల్యంలో పోలీసులు
- పోలీస్ సిబ్బంది నియమించడంలో ప్రభుత్వం విఫలం
- భయబ్రాంతుల్లో ప్రజలు

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు,దూల్మిట్ట,మండలాలలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దొంగలు దేవాలయాలను టార్గెట్ చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా దొంగతనాలు చేస్తూ వెళ్లిపోతున్నారు. పోలీసులు దొంగతనం జరిగిన చోటుకు వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేస్తున్నారు గాని దొంగలను పట్టుకున్న దాఖలాలు ఎక్కడా కనిపించలేదు. పోలీసుల నిఘా వైఫల్యం తోనే వరుస దొంగతనాలు జరుగుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. దేవాలయాల టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్న దొంగలు. ఇండ్లలో ఏ సమయంలో ఎప్పుడు దొంగతనం చేస్తారో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మద్దూరు, దూల్మిట్ట, రెండు మండలాలకు ఒకే పోలీస్ స్టేషన్ కావడంతో పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బదిలీ పై వెళ్లి 15 రోజులు అవుతున్నా ప్రభుత్వం కొత్త ఎస్ఐని నియమించకపోవడం ఏంటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం, జిల్లాస్థాయి అధికారులు వెంటనే స్పందించి దొంగతనాలు చేస్తున్న దొంగలను పట్టుకొనే మద్దూరు పోలీస్ స్టేషన్ కు ఎస్ఐని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రైతు రుణాలు మాఫీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి





నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్


రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతురుణమాఫీ ప్రక్రియ మొదటి విడతలో రూ 1 లక్షలోపు లోన్ తీసుకున్న రైతు రుణాల మాఫీ ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి బ్యాంకు అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో గల వివిధ బ్యాంకు అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో 53,137 రైతుల ఖాతాల్లో రూ. 290.2.4 కోట్లు, రూ.లక్షలోపు రుణ మాఫీ అవుతుందని తెలిపారు.ఈ రుణమాఫీ 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 12 మధ్య కాలంలో తీసుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తుంది అన్నారు. రైతులు గాబారా పడకుండా ప్రతి మండల కేంద్రాలలో గ్రీవెన్స్ రిడ్రెసల్ సెంటర్ ఏర్పాటు చెస్తున్నట్లు అందులో ఏఓ, ఏఈఓలు సెంటర్‌లలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వివరాలన అందిస్తార న్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రేషన్ కార్డు కుటుంబంలో ఉన్న సభ్యుల గుర్తింపు కోరకు మాత్రమే గాని రేషన్ కార్డు లేని ఈ రుణమాఫీకి అర్హులైన రైతుల పాస్ బుక్ ఆధారంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి వారి వివరాలను సేకరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు.గురువారం సాయంత్రం మొదలుకుని రోజు వారిగా బ్యాంకులో రుణాలు మాఫీ అయినా వివరాలను సేకరించి తనకు అందివ్వాలని ఎల్డీఎంకి తెలిపారు.బ్యాంకుల వద్ద రైతులు ఆందోళనకు గురికాకుండా క్రమశిక్షణ పాటించడం కోసం పోలీస్ బందోబస్తు, పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రైతులు సమన్వయం పాటించీ ప్రతి బ్యాంకు అధికారులను కలిసి క్రాప్‌లోన్ రిన్వెల్ చేసుకునేందుకు బ్యాంకు అధికారులకు సహకరించాలని సూచించారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకు అధికారులకు సహకారం అందించాలని, ఎలాంటి సమస్యలు ఎదురైన జిల్లా అగ్రికల్చర్ అధికారి, ఎల్డీఎం అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందరూ అధికారుల సమన్వయం పాటించి లక్ష రైతు రుణమాఫీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్డీఎం హరిబాబు, డీఏఓ మహేష్, యూబీఐ, ఏపీజీవీబీ ఆర్ఎంలు వికాస్ ఉదయ్ కిరణ్, మెదక్ డీసీసీబీ డీజీఎం విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం














నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం సంతోషకరం అని కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్ అన్నారు.మీటింగ్ దుబ్బాక రైతు వేదిక లోని టెలి కాన్ఫరెన్స్‌లో పాల్గొనడానికి బైక్ ర్యాలీ ని అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి దుబ్బాకకు బయలుదేరిన అక్బర్ పేట భూంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రైతు లు భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ దుబ్బాక అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు దుబ్బాక రైతు వేదిక లో రైతు బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు రూ.2 లక్షల ఏకకాలంలో మాఫీ చేయడం గర్వకారణం అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసి రైతులతో టెలి కాన్ఫరెన్స్ మాట్లాడే కార్యక్రమంలో పాల్గొనడానికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక కు బయలుదేరిన అక్బర్ పేట భూంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలగౌడ్ రాజు, నర్సింలు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని గరువారం అమలు చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముస్తాబాద్ చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, అక్కడి నుంచి పాత బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి రైతులతో కలిసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడూరి శ్రీనివాస్, తాడూరి శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాటపై కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ ఆగస్టు 15వ తేదీలోగా అర్హులందరికీ చేస్తుందన్నారు. దేశ చరిత్రలో రూ.2 లక్షల రుణమాఫీని ప్రకటించిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతిపక్షాలు రైతులకు చేస్తున్న మంచి పనిని ఒప్పుకోవాల్సింది పోయి, విమర్శించడం వారికి రైతుల పట్ల ఉన్న ప్రేమ తెలుస్తుందన్నారు. సీఎం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నారని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరో 10 ఏండ్లు అధికారంలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలీముద్దీన్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, సాకి ఆనంద్, రియాజ్, మండలాల అధ్యక్షులు గుర్రం అంజిరెడ్డి, గారిపల్లి రాములు, బిక్షపతి, బర్మా రామచంద్రం, డీసీసీ ప్రధాన కార్యదర్శి మార్గ సతీష్, కె.సాంబ మూర్తి, పూజల గోపికృష్ణ, మంద పాండు, షాబుద్దీన్, వహాబ్, మైపాల్ రెడ్డి, చెందిరెడ్డి మహేష్ రెడ్డి, దుర్గ ప్రసాద్, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టడం హర్షనీయమని, రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం సువర్ణ అక్షరాలతో రైతుల హృదయాల్లో చిరస్థాయిలో నిలుస్తోందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ అమలుకు శ్రీకారం చుట్టడంతో కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపై రైతు ఎండ్ల బండ్లతో రైతు వేదిక అవరణం వద్ద వరకు భారీ ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చుతూ సంబురాలు నిర్వహించారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, అక్కరవేణి పోచయ్య, పులి క్రిష్ణ, మంకాల ప్రవీన్, గూడెల్లి శ్రీకాంత్, పులి రమేశ్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మధు సూధన్ రెడ్డి, చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, కాంగ్రెస్ శ్రేణులు, అయా గ్రామాల రైతుల పాల్గొన్నారు.

రైతు వేదికలో సీఎం ప్రసంగం వీక్షణ

అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక అవరణంలో మండల వ్యవసాయశాఖ అధికారి సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వార మండలంలోని అయా గ్రామాల రైతులు వీక్షించారు.ఏఈఓలు రేణుకా, మౌనిక, రచన, శ్వేత, భరత్, సాయి చరణ్, సాయి శంకర్ హజరయ్యారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పట్టణంలోని రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలును ప్రారంభించిన సందర్భంగా మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అధ్వర్యంలో రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి రైతులతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు.

నవతెలంగాణ-గజ్వేల్

రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ లక్ష్యమని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ సందర్భంగా గజ్వేల్‌లో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి ఇచ్చిన మాటకు కట్టుబడి వుండి పనిచేస్తుందని, గత ప్రభుత్వం లాగా మాట ఇచ్చి తప్పించుకునే రకం కాదని విమర్శించారు. పదేళ్లలో గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేకపోయిందని 2014, 2018 ఎన్నికల్లో రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కేసీఆర్ మాట తప్పడంతోనే ఇంటికి పరిమితం చేసినట్టు విమర్శించారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనతను గుర్తుచేసుకొని రైతులు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్కు పట్టం కట్టినట్టు పేర్కొన్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన హరీశ్ రావు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన విషయం గుర్తుంటే వెంటనే సచివాలయం వెళ్లి స్పీకర్కు రాజీనామా పత్రం సమర్పించుకుంటే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలు సలహాలు పాటిస్తూ ముందుకు సీఎం సాగుతున్నారని అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. గజ్వేల్ నియోజకవర్గంలో దాదాపుగా 16వేల మంది రైతులకు పైగా రుణమాఫీ జరిగి ఉంటుందని పేర్కొన్నారు. రైతు వేదిక వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంక్షారెడ్డి, సర్దార్ ఖాన్, పట్టణ అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట


ఏక కాలంలో రైతుల రుణాన్ని మాఫీ చేస్తామని ఎన్నికల సందర్భంలో ఇచ్చిన మాటను అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఆత్మ బంధువుగా మారాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్ నాయిని నరసింహ రెడ్డి అన్నారు. గురువారం 15వ వార్డు ఇమాంబాద్‌లో రైతులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి, మంత్రుల చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్క శేఖర్, నాయిని సురేందర్ రెడ్డి, వంశిరెడ్డి, ఉప్పెన ప్రసాద్, ఉప్పెన రాజశేఖర్, అక్కినపల్లి వెంకట్ రెడ్డి, నాయిని పాపిరెడ్డి, గాండ్ల దుర్గారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్నకోదూరు

కాంగ్రెస్ పాలనలోనే రైతుల సంక్షేమం జరుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సోప్పదండి చంద్రశేఖర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసిన సందర్భంగా చిన్నకోడూరు మండలం రామంచలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేసి మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమం కోసం లక్షలాది కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల కోసం చేసింది ఏమీ లేదన్నారు. మాయమాటలు చెప్పి పాపం గడుక్కున్నారే తప్ప ప్రజల కోసం ఏ రోజు పట్టించుకోలేదన్నారు. ప్రజలు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి భారీ మెజార్టీ ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె రాజు ముదిరాజ్, భూమి రెడ్డి, సుధాకర్, పెద్దెల్లి మల్లేశం, పుల్లూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- రీ షెడ్యూల్ చేసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలి.
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కారాములు



నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్

రైతులందరికీ ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి అధ్యక్షతన జరిగగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కారాములు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి అనేక ఆంక్షలు విధించి, రేషన్ కార్డు ప్రాతిపాదికన రుణమాఫీ చేస్తామనడం సరికాదన్నారు. గత పదేండ్ల కాలం నుంచి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేదని దాని ఫలితంగా లక్షల సంఖ్యలో చిన్న సన్న కారు రైతులు రుణమాఫీకి అర్హులు కాకుండా పోతున్నారని అన్నారు. అలాగే పట్టా పాస్ పుస్తకాల ఆధారంగా రుణమాఫీ చేయాలన్నారు. రుణాలు బ్యాంక్ అధికారులు ఒత్తిడి కారణంగా రీ షెడ్యూలు చేసుకున్న రుణాలకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఒకే సమయంలో రూ.2 లక్షల మాఫీ చేయాలన్నారు. అనేక ఆంక్షలు విధించడం వలన రుణమాఫీ అందరికీ వర్తించకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందని, ఇలాంటి ఆంక్షలు లేకుండా రుణాలు మాఫీ అందరికీ చేయాలని లేని పక్షంలో రైతాంగాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విధివిధానాలను మార్పు చేసి రైతులందరికీ రుణాల అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బద్దిపడిగ కృష్ణారెడ్డి, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, తాడూరి రవీందర్, జాలిగపు శిరీష, అత్తిని శారద, సింగిరెడ్డి నవీన, తిప్పారపు శ్రీనివాస్, దాసరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు ఊపిరి పోసిన గజ్వేల్

- సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా గజ్వేల్ ఉద్యమాలు, పోరాటాలకు ఊపిరి పోసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పేర్కొన్నారు. గురువారం జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బట్టు దయానంద రెడ్డి, రాజేశం, రాములు తదితర ప్రముఖులు సీపీఐ పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ పట్టణంలో పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరి, రైతు ఆత్మహత్యలు, కార్మిక సమస్యల పరిష్కారం, రైతు కూలీల ఇబ్బందులు తదితర అంశాలపై గజ్వేల్‌లో ఆందోళనలు చేపట్టినట్టు గుర్తు చేశారు. అయితే ఇండ్ల కేటాయింపు అంశాన్ని త్వరలోనే అధికారుల దృష్టికి తెచ్చి న్యాయం చేయనున్నట్టు తెలిపారు. పార్టీలో చేరిన బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పాటు ఏఐఎస్ఎఫ్, సీపీఐలో క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేయగా, వివిధ కారణాలతో పార్టీ నుంచి వైదొలిగినప్పటికీ తిరిగి స్వగృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందన్నారు. నిరంతరం గజ్వేల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సీపీఐ పార్టీని పటిష్టపరచడంతోపాటు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. రిటైర్డ్ వార్డెన్ రాజేశం మాట్లాడుతూ తన చిన్ననాటి నుంచి వామపక్ష భావాలతో చైతన్యం చేస్తూ ఉద్యమాలకు ఊపిరి పోయగా, ఏఐఎస్ఎఫ్, టీఎన్జీవో, వార్డెన్ల సంక్షేమ సంఘం తదితర వాటిలో పనిచేసినట్టు పేర్కొన్నారు. భవిష్యత్తులో గజ్వేల్ ప్రాంతంలో పార్టీ పటిష్టతతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వామి కానుండగా, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ గెలుపు లక్ష్యంగా పనిచేయనున్నట్లు వివరించారు. కాగా ఈ కార్యక్రమంలో రాములు, బిక్షపతి, శ్రీను, గణేష్, సత్యనారాయణ, కనకయ్య తదితరులు పార్టీలో చేరగా, జాతీయ నేత వెంకటరెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్ రావు, వెంకట్రాంరెడ్డి, శివలింగు కృష్ణ, చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటగా ప్రజ్ఞాపూర్ నుంచి సీపీఐ పార్టీ శ్రేణులు గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వరకు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.


ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ముత్యాల పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించి, కోమటి చెరువు కట్టపై ఉన్న కట్ట మైసమ్మకు బోనంను బోయిగల్లి కాలనీవాసులు గురువారం సమర్పించారు.ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం మాట్లాడుతూ ప్రతి ఏటా జరుపుకునే ముత్యాల పోచమ్మ బోనాల ఉత్సవాలను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించుకున్నామన్నారు.ఆ అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని, ఆరోగ్యం తోపాటు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రుణమాఫీని అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, పాల్గొన్నారు.

హరీశ్ రావు మాటలు ఆపి రాజీనామా చేయాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రుణమాఫీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానని , రుణమాఫీ సాధ్యం కాదని సవాల్ చేశాడని, సీఎం మాటకు కట్టుబడి రుణమాఫీ చేశాడని, ఇప్పుడు హరీశ్ రావు మాటలు ఆపి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకుడు భూపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భూపతి గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేయడానికి నేడు శ్రీకారం చుట్టారన్నారు . హరీష్ రావు కూడా మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కళ్ల ముందే రుణమాఫీ జరుగుతుంటే చూసి ఓర్వలేక, రాజీనామా చేయలేక, రుణమాఫీ విషయంలో తప్పులు వెతకటం మొదలు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. రాజీనామా చేయకపోతే గ్రామాల్లో ప్రజల బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాధ్యమైంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా పేద ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు.

ఎంఆర్పీఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

- సిద్దిపేట జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ



నవతెలంగాణ-తొగుట

శుక్రవారం యాదగిరి గుట్టలో జరిగే ఎంఆర్పీఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయలని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ పిలుపునిచ్చా రు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై మరో పోరాటానికై యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట వద్ద లక్కీ ఫంక్షన్ హాల్‌లో జులై19వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించే రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకుల సదస్సును జయప్రదం చేయాలన్నారు. రాష్ట్ర అధ్య క్షులు మేడి పాపయ్య, గుర్రాల శ్రీనివాస్ మాదిగల నాయకత్వంలో రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ సిద్ది పేట జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని రాష్ట్ర సదస్సుకు తరలిరావలన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి, ఎస్సి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.మాదిగల ఓట్లపై దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ఉన్న ప్రేమ మాదిగల న్యాయమైన ఎస్సీ వర్గీకరణ చేసే విషయంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. మాదిగల చిరకాల కోరికైనా ఎస్సీ వర్గీకరణ చేయకుండా మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం జరిగే రాష్ట్ర మహా సదస్సును మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రమాదవశత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

- పైతర పటేల్ చెరువులో ఘటన



నవతెలంగాణ- కొల్చారం

ప్రమాదవశత్తు కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కొల్చారం మండలం పైతర గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పైతర గ్రామానికి చెందిన తాటి మల్లేశం (49) మొహరం పండగ సందర్భంగా ముస్లిం సోదరులు ఆనవాయితీగా గురువారం రాత్రి గ్రామంలో పీర్లను ఊరేగింపు చేసి పండగను ముగించుకుని పీర్లను గ్రామ శివారులోని పటేల్ చెరువు వద్దకు వెళ్లారు. అక్కడ ముస్లింలు ఆనవాయితీ ప్రకారం చేయాల్సిన కార్యక్రమాలు ముగించుకుని తిరుగు ప్రయాణం క్రమంలో కాళ్ళు కడుక్కునేందుకు చెరువు అంచుకు వెళ్లిన మల్లేశం అకస్మాత్తుగా కాలు జారి చెరువులోకి పడిపోయాడు. అంతలోనే గల్లంతైన మల్లేశం ఎవ్వరికీ ఆచూకీ లభించలేదు. గాలింపు చర్యలు చెపట్టగా మృతదేహం లభ్యమైంది. విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ ఘటనాస్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య నర్సమ్మ, కుమారుడు ఉన్నట్లు బంధువులు తెలిపారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన పవన్





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఉన్న బి.సురేఖ ట్రాన్స్ఫర్ పై మెదక్ వెళ్లారు. గురువారం నూతనంగా హెడ్ ఆఫీస్ నుంచి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ నూతన డీఎంగా పవన్ బాధ్యతలు స్వీకరించారు.అంతకు ముందు ట్రాన్స్ఫర్ పై వెళ్తున్న బి. సురేఖకు ఆర్టీసీ సిబ్బంది, ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా డీఎం పవన్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేస్తే సంస్థ అభివృద్ధిలోకి వస్తుందన్నారు.అందరూ నాకు సహకరించి, రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బాబు నాయక్, ఆర్పీ రెడ్డి, ఆర్టీసీ యూనియన్ నాయకులు జక్కుల నర్సింలు(చంద్రం), జయేందర్ రెడ్డి, నాగభూషణం, సందీప్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత శిక్షణ

- బైరెడ్డి డైరెక్టర్ పి.రామారావు



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

మహిళల ఆర్థిక అభివృద్ధి చేసేందుకు వివిధ రకాల పనులపై 45 రోజుల ఉచిత శిక్షణ చేపడుతున్నామని బైరెడ్డి డైరెక్టర్ పి రామారావు అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్‌లో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ క్షేత్ర కార్యాలయంలో బైరాడు సహకారంతో ఏర్పాటుచేసిన టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ మైదా 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బైరెడ్డి డైరెక్టర్ పి. రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ స్వశక్తి మహిళలు కుట్లు, అల్లికలు, మగ్గం వర్క్ టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ మొదలైన శిక్షణ కార్యక్రమాల ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు. ఉచిత శిక్షణ తోపాటు మధ్యాహ్న భోజనం, సర్టిఫికెట్స్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ కావాల్సిన శిక్షణ కార్యక్రమం రా మెటీరియల్ ఉచితంగా అందజేయబడుతుందన్నారు. ఉదయం 9 30 నుంచి సాయంత్రం 4 30 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. బైరాడు, జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. ఇప్పటివరకు 50 మంది శివశక్తి మహిళల అప్లికేషన్‌లు వచ్చాయన్నారు. మహిళలు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనవికాస ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెసరి రాజు, ట్రైనింగ్ కోఆర్డినేటర్ గందే మనిషా, ఫిషరీ సెక్యూర్, సీఈవో సంతోష్ రెడ్డి, న్యాయవాది రాజమౌళి, ట్రైనర్ విమల మహిళలు పాల్గొన్నారు.

రుణమాఫీ పేరుతో రైతులను ప్రభుత్వం మభ్యపెడుతోంది

- మాజీ జెడ్పీటీసీ కనగండ్ల కవిత



నవతెలంగాణ-బెజ్జంకి

పంట సాగుకు రైతు బంధు ఇవ్వకుండా రుణమాఫీ పేరుతో రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతోందని మాజీ జెడ్పీటీసీ కనగండ్ల కవిత గురువారం విమర్శించారు.ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక విడతల వారీగా రుణమాఫీ చేస్తామని ప్రకటించడం రైతులపై చూపుతున్న కపట ప్రేమకు నిదర్శమని కవిత ఆరోపించారు.ఇప్పటికైనా ప్రతి రైతు రుణాన్ని మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే కృషితో సిద్దిపేట విద్యాలయాలకు నిలయం

- బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ ఇరుగంటి రమేష్



నవ తెలంగాణ - సిద్దిపేట

ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కృషితో అన్ని రకాల చదువులు సిద్దిపేటలో అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల విద్యాల యాలకు నిలయమని బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ ఇరుగంటి రమేష్ అన్నారు. గురువారం పట్టణంలోని కళాశాలలు, చౌరస్తాల వద్ద నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ స్వాగత బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ అధికార ప్రతినిధి మెరుగు మాధవ్, ప్రధానకార్యదర్శి మైలరం వంశీ, ఉపాధ్యక్షుడు రాగరం రాములు, యూత్ నాయకులు సాయి చరణ్ గౌడ్, సోషల్ మీడియా కమల్ యాదవ్, జానకి చందు, సోహెల్, విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

ఎన్ని కష్టాలు వచ్చిన రైతులకు అండగా ఉంటాం

నవతెలంగాణ - చేర్యాల

ఎన్ని కష్టాలు వచ్చిన రైతులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.రైతులకు లక్షల లోపు ఋణ మాఫీ కార్యక్రమం సందర్భంగా గురువారం చేర్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది.ఈ వీడియో కాన్ఫరెన్స్లోఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రూ.లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, ఎల్లప్పుడూ ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అఫ్రోజ్, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, రైతులు



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం ప్రారంబించడంతో మద్దూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులు, రైతులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, ఏఈఓ రాకేష్, అఖిల్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్, రేబర్తి సొసైటీ సీఈవో బోయిని శ్రీధర్, మద్దూరు, దూల్మిట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, కోల సాయిలు, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు గుండెగోని లలితా మల్లేశం, మాజీ ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, నాయకులు దాసరి పద్మా రెడ్డి, రామడుగు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య





నవతెలంగాణ -రాయపోల్

అన్నదమ్ముల మధ్య భూతగాదాలు పరిష్కారం కావడం లేదని అలాగే ఇంటి ఖర్చులు నిమిత్తం చేసిన అప్పులు తీరడం లేదని జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ (46) వ్యవసాయం కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. వీళ్ళు వేముల మల్లయ్య, వేముల కిష్టయ్య, వేముల యాదయ్య, వేముల శ్రీనివాస్ నలుగురు అన్నదమ్ములు. వీరికి వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని నలుగురు అన్నదమ్ములు పంచుకున్నారు. కానీ శ్రీనివాస్‌కు చెందిన 20 గుంటల భూమి మల్లయ్య పేరుమీద తప్పుగా పడింది. ఆ 20 గుంటల భూమిని శ్రీనివాస్‌కు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని తరచూ గొడవలు అవుతున్నాయి. అలాగే ఇంటి దగ్గర కూడా ఇంటి స్థలాలు నలుగురు అన్నదమ్ములకు సమానంగా లేకపోవడంతో తరచూ గొడవలు అవుతున్నాయి. ఇంటి దగ్గర, వ్యవసాయ పొలం దగ్గర స్థలాల కోసం గొడువలు జరుగుతుండగా అలాగే శ్రీనివాస్ ఇంటి ఖర్చుల నిమిత్తం చేసిన అప్పులు అధికమవడంతో రెండు విషయాలలో తీవ్రంగా మనస్థాపం చెంది జీవితంపై విరక్తి చెంది బుధవారం రాత్రి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు అందరూ నిద్రించిన సమయంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇంటి పిల్లర్లకు ఉరి వేసుకుని శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు వచ్చి చూసేసరికి శ్రీనివాస్ మృతి చెందారు. ఇట్టి విషయం పోలీసులకు తెలుపగా పోలీసులు పంచనామా పూర్తి చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వ్యవసాయ పొలం వద్ద స్థలం, ఇంటి దగ్గర స్థలం విషయంలో అన్నదమ్ముల మధ్య తగాదాలు, అలాగే అప్పుల విషయంలో మనస్థాపం చెంది మా నాన్న ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి కుమారుడు వేముల అశోక్ ఫిర్యాదు మేరకు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.

ఎన్ఐసీలో ప్రజాపాలన సేవ కేంద్రం ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి





నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాలు ద్వారా ప్రజల సమస్యలను వివరించడానికి, పరిష్కారానికై ప్రజాపాలకే సేవా కేంద్రాల ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని నేషనల్ ఇన్ఫర్మేషన్ కార్యాలయంలో(ఎన్ఐసీ) ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.జిల్లాలో 23 మండల కేంద్రాల్లో 5 మున్సిపాలిటీలతో పాటు కలెక్టరేట్‌లో ప్రజాపాల సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఎల్లప్పుడూ కార్యాలయ సమయవేళల్లో ప్రజలకు గ్యారంటీలపైన ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కేంద్రానికి విచ్చేసి పరిష్కరించుకోవాలని జిల్లా ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఓ దేవకీదేవి, ఈడీఎం ఆనంద్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమే కాంగ్రెస్ లక్ష్యం

- పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్



నవతెలంగాణ- గజ్వేల్

రైతులకు ఇచ్చిన మాట కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైన చేయడానికి కట్టుబడి ఉన్నారని అందుకే రైతు రుణమాఫీ నిర్వహించారని, రైతు సంక్షేమే కాంగ్రెస్ ముఖ్య లక్ష్యమని పీసీసీ అధికార ప్రతినిధులు బండారు శ్రీకాంత్ రావు, నాయిని యాదగిరి అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్‌కు పూలమాల వేసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు హామీ ఇచ్చి రైతు రుణమాఫీ చెయ్యలేక పోయిందన్నారు. కేవలం కాంగ్రెస్తోనే సాధ్యమైందని పేర్కొన్నారు. ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన విషయం వెంటనే అమలు చేయాలని సీఎంకి ఆదేశించడంతో రైతు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ మాట తప్పే మనిషని ప్రజలు ఆయనను, ఆయన కుటుంబాన్ని ఇంటికి పంపించినట్లు వారు విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. త్వరలోనే పెన్షన్ పెంచి వృద్దులకు వితంతువులకు, వికలాంగులకు అందజేస్తారని వారు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు విద్యుత్, గ్యాస్ అందిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మద్దూరు మల్లారెడ్డి, గోపాల్ రావు, మన్నె కృపానందం, బాబా, తిరుపతి, శ్రీనివాస్, తదితరులున్నారు.

గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలి

- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన
- ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడి



నవ తెలంగాణ - సిద్దిపేట

గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని, గ్రూప్ 2, 3 పోస్టులు పెంచాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం ముందు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డీఎస్సీ పరీక్ష రాస్తున్న సమయంలోనే గ్రూప్ 2, 3 హాల్ టికెట్లు ఇవ్వడం, ఒకే తేదీల్లో పరీక్షలు పెట్టడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను పెంచి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి, ఎన్నికల ముందు ఎలాగైతే గ్రూప్ 3 పరీక్షలను వాయిదా వేశారో అలాగే ఇప్పుడు కూడా నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వం సామరస్యంగా ఉండాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రూప్ 2 పరీక్షలు డిసెంబరు నెల వరకు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి, యువజన సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగులను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు చెప్యాల సంతోష్ , తాడూరి భరత్, బత్తుల అభి, తిరుపతి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బిడ్డను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలి

నవతెలంగాణ-చేర్యాల



రెండున్నర ఏళ్లు నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడీ కేంద్రాలలో చేర్చి ఐదేళ్లు నిండే వరకు అందులో ఉంచడం వల్ల క్రమశిక్షణ, ఆట పాటలతోపాటు విద్య అలబడుతుందని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, ఐసీడీస్ సూపర్ వైజర్ నాగమణి తెలిపారు.అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలో 3వ,6వ,11వ అంగన్వాడీ కేంద్రాలతో కలిపి చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ, అంగన్వాడీ కేంద్రాలలోనే పూర్తి అవుతుందని పిల్లల తల్లులకు వివరించారు. గర్భిణీ, బాలింతలు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయడం వల్ల, కడుపులో ఉన్న బిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. పిల్లలు, గర్భిణీ, బాలింతలకు శుభ్రత గూర్చి ఏఎన్ఎం వివరించారు.అనంతరం అంగన్వాడీ టీచర్లు వీధిలో ర్యాలీ తీస్తూ రెండున్నర ఏళ్ల పిల్లలను గుర్తించి వాళ్ళ ఇళ్లను సందర్శించి పిల్లలను నమోదు చేసుకోన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శోభ, తాటి పాముల కృష్ణవేణి, రేణుక హెల్పర్ బాల్ లక్ష్మీ, ఆశా వర్కర్లు నాగమణి రమ, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

అమ్మ మాట అంగన్వాడి బాట

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం తెనుగుపల్లి, గుడాటిపల్లి, యటకర్లపల్లి గ్రామాలలోని అంగన్వాడీ సెంటర్‌లో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 ఏండ్ల నుంచి ఐదు ఏండ్ల పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని అన్నారు. అలాగే ఇంటింటికి తిరుగుతూ తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ వల్ల రైతు వేదికలలో పండుగ వాతావరణం



నవ తెలంగాణ- మిరుదొడ్డి

రాష్ట్రంలోని రైతు వేదికలలో రైతు రుణమాఫీ వలన గురువారం పండుగ వాతావరణం నెలకొందని మాజీ ఎంపీపీ సాయిలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశం అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో రైతు వేదికలో వ్యవసాధికారి మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ నాయకులతో పాటు అధికారులు, రైతులు పాల్గొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతులకు రుణమాఫీ చేసిన దాఖలాలు లేవన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. మళ్లీ రేవంత్ రెడ్డి ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయడంతో రైతులకు ఎంతగానో మేలు చేకూరుతుందని సంతోషం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే కాంగ్రెస్ ప్రభుత్వంకి అండగా రైతాంగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భూమా గౌడ్, కనకరెడ్డి, కిష్టయ్య, సురేష్, భూపతి గౌడ్, రాజు, సుదర్శన్‌తో పాటు వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆకుపచ్చ గజ్వేల్ లక్ష్యం

- కమిషనర్ గోల్కొండ నరసయ్య



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని ఆకుపచ్చగా మార్చడమే తమ లక్ష్యమని కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 6వ, 7వ, 17వ వార్డుల్లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా వనం మనం అనే కార్యక్రమం విజయవంతంగా మున్సిపాలిటీలో కొనసాగుతుందని ప్రతి వార్డులో మొక్కల పంపిణీ జరుగుతుందని చెప్పారు. మొక్కల పరిరక్షణకు ఇంటి యజమాన్యులు సహకరించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో ఇంటింటికి ఐదు మొక్కలు చొప్పున పంపిణీ చేస్తామని చెప్పారు. ప్రతి మొక్కను కాపాడ వలసిన బాధ్యత ఇంటి యజమానికి ఉంటుందని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ప్రతి వార్డు వనంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుని పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, ఏఈ శ్రీధర్ రెడ్డి, శానిటర్ ఇన్స్పెక్టర్ శివకుమార్, పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

- రైతులను రుణ విముక్తి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
- రాష్ట్ర అభివృద్ధి రేవంత్ రెడ్డితోనే సాధ్యం
- డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



నవ తెలంగాణ -గజ్వేల్

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఏకకాల పంట రైతు రుణమాఫీ చారిత్రాత్మక పథకంగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో రైతులతో కలిసి పంట రుణమాఫీ సంబురాలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యపడుతుండగా, రైతులను రుణ విముక్తులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కాంగ్రెస్ సర్కార్ కట్టబడి పని చేస్తుండగా, జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పంట రుణమాఫీపై హామీ ఇవ్వగా, సీఎం అమలు చేసి ఆ హామీ నిలబెట్టుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మడుపు రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ సంబరం, చిత్ర పటాలకు పాలాభిషేకం

నవ తెలంగాణ - కొండపాక



రైతు రుణమాఫీ సంబరాలు కొండపాకలో ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం కొండపాక రైతు వేదికలో హైదరాబాదులో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి రుణ మాఫీ పంపిణీ లైవ్ కార్యక్రమాన్ని రైతులు, నాయకులు వీక్షించారు. రేవంత్ రెడ్డి చెప్పిన విషయాలను రైతులు కోసం చేసే సంక్షేమ పథకాలు వివరాలను చూశారు. అనంతరం టపాకాయలు కాల్చి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, కొండపాక కుకునూరుపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు, విరుపాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి మాట నిలబెట్టుకున్నాడన్నారు. విమర్శించిన ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు ఏం మాట్లాడతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలతోపాటు అన్ని వర్గాల అభ్యున్నతికి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని ప్రియదర్శిని, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ దీపక్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కనకరాములు, సురేందర్ రావు, మహాదేవ్, కందూరి ఐలయ్య పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు



రైతులకు పంట రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి దూల్మిట్ట మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల సాయిలుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని, అనంతరం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు లతా, గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్, నాయకులు గద్దల మహేందర్, నాచగోని మహేష్, బాలయ్య ,తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన రైతు రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ , సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చేకూర్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం రమేశ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మోత్కూరి ప్రవీణ్, అనుముల జైపాల్ రెడ్డి, రంగా రెడ్డి, మోత్కూర్ కళ్యాణ్, అజిత్ పాల్గొన్నారు. .

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మొదటి విడత రుణమాఫీ జరిగిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని, వరంగల్ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందని, రూ.లక్ష వరకు రుణమాఫీ గురువారం చేశారన్నారు. దీంతో మండలంలోని రైతులంతా ఆనందంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో కూడా మరిన్ని పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుదామని తెలియజేశారు. కొంతమంది ప్రభుత్వం చేస్తే అభివృద్ధిని తట్టుకోలేక అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రుణమాఫీ తప్పక జరుగుతుందని అన్నారు. రైతులకు రాబోవు రోజుల్లో అభివృద్ధి పనులు అందుబాటులోకి వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, అక్బర్ బాషా, చింతల బాలరాజు, పాంద్రాల దాము, లింగంపల్లి సారయ్య, బండి కుమార్, లక్ష్మారెడ్డి, బందారపు శ్రీను, మునిరాజ్, గణేష్, రాజు, తదితరులు, పాల్గొన్నారు.

చిల్లర రాజకీయాలు చేయడంలో బీఆర్ఎస్ దిట్ట

- రాజీనామాను తప్పించుకోవడానికే హరీష్ రావు డ్రామాలు
- మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

చిల్లర రాజకీయాలు చేయడంలో బిఆర్ఎస్ నాయకులు దిట్ట అని అందులో ప్రముఖ పాత్ర మాజీ మంత్రి హరీశ్ రావు పోషిస్తున్నారని మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దమ్మక్క పల్లి గ్రామస్తుడు కిష్టయ్యను నిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ చిల్లర రాజకీయాలు చేయడంలో బీఆర్ఎస్ నాయకులు దిట్ట అని పేర్కొన్నారు. కుటుంబ సమస్యలతో ఆస్తి తగాదాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలను లాగడం వారి పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కొండపాక మండలం ధమక్క పల్లి రైతు బండి పెద్దోళ్ల కిష్టయ్య గట్టు పంచాయతీ తో పురుగుల మందు తగారన్నారు. ఇద్దరి రైతుల గట్టు విషయంలో తాగదైతే దానిని కాంగ్రెస్ నేతలపైకి లాగే ప్రయత్నం చేయడం తగదని హెచ్చరిస్తున్నమన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతిగా పని చేసేది ఓర్వలేక పార్టీని దెబ్బతీసే విధంగా అసత్యాలు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కాంగ్రెస్ రుణమాఫీ చేస్తున్నందున ఆగస్టు 15న రాజీ నామా చేయాల్సి వస్తాదని భయంతో డ్రామాలా డుతున్నారని మండ పడ్డారు.బీఆర్ఎస్ జిమ్మిక్కులను ప్రజలు నమ్మకమే ప్రభుత్వాన్ని కూలగొట్టారన్నారు ఇకనైనా అనిగిమనిగి వుండి అందరిలో మమేకమై ఉంటే పార్టీకి పుట్టగతులు ఉంటాయన్నారు. ప్రజల కోసం ఏర్పడిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రజల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, రవీందర్ రెడ్డి, సమీర్, యాదగిరి, తదితరులున్నారు.

అమ్మ మాట.. అంగన్వాడీ బాట

నవతెలంగాణ- కొల్చారం

అమ్మ మాట అంగన్వాడీ బాట పై కొల్చారం మండలం రంగంపేట సెక్టార్ పరిదిలోని అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతంతో పాటు గ్రామీణ స్థాయిలో విద్యను పటిష్ఠం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమంలో బాగంగా అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 2 సంవత్సరాలు దాటిన పిల్లల పేర్లను అంగన్వాడీ లో చేర్చుకునేందుకు ఇంటింటికి తిరిగి వారి పేర్లను నమోదు చేసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, చంటిపిల్లలకు అంగన్‌వాడి కేంద్రం ద్వారా అందే సేవల గురించి వివరిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, స్వచ్ఛ అంగన్వాడీ, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చివరి రోజున సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు రిబ్కా, పానథా, స్వరూప, హైమావతి, లింగమని, ఆయాలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండల కేంద్రంలో గోల్డ్ స్మిత్ వర్క్స్ యాజమాని రాయవరపు నరసింహచారి అప్పుల బాధతో కెమికల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ మేరకు తూప్రాన్ ఎస్సై 2 యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం నరసింహాచారి 4 సంవత్సరాల క్రితం తూప్రాన్ లో ఇల్లు కొని దానిపై బ్యాంకులో రూ.17 లక్షల రుణం తీసుకున్నాడు. ఇతర అవసరాలకు సుమారు 6 లక్షల రూపాయల అప్పులు చేశాడు. అప్పుల వారు డబ్బులు ఇవ్వాలని అడగడంతో, వేధింపులు ఎక్కువ కావడంతో మనస్థాపానికిగురై గోల్డ్ స్మిత్ షాపులో వాడే కెమికల్ త్రాగడంతో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మేడ్చల్ లోని సంప్రద హాస్పిటల్ కి చేర్చిన తర్వాత హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందాడని భార్య కవిత తెలిపింది. ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య కవిత పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానంద తెలిపారు.

మొహరం ఉత్సవాల్లో కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



టేకుర్‌లో జరిగే అత్యంత వైభవంగా మొహరం పీర్ల పండుగ ఉత్సవాలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, మాజీ మంత్రి చంద్రశేఖర్ లు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ నేతలతో కార్యకర్తలతో కలిసి టేకుర్ కొండగట్టు పై బైబిన్ సుభాని చద్దర్ తో డప్పు చప్పులతో విధుల గుండా వెళ్లి దర్శించుకున్నారు ప్రజలు సుఖ సంతోషాలతో ప్రభుత్వం పథకాలు సంక్షేమం అమలు జరగాలని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. వేడుకల్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులను ఘన స్వాగతం పలికారు వారిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి , తిరుపతి రెడ్డి ,గౌసోద్దీన్ , మల్లికార్జున్ , టేకుర్ నాగేష్ , కాశీనాథ్ , సూర్యకాంత్ , నరసింహులు పటేల్ , నబి , అశ్విన్ , కార్యకర్తలు భక్తులు ఉన్నారు .

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ - ఝరాసంగం

మండలం పరిధిలోనీ ప్యాలవరం గ్రామంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మాణిక్యం యాదవ్ గురువారం స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడులలో యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, అన్ని సౌకర్యంగా కలిగి ఉన్నాయన, తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



రైతు రుణ మాఫీ సంబరాలు













నవతెలంగాణ - ఝరాసంగం

మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండల పరిధిలోని బర్ధీపూర్, కక్కర్ వాడ గ్రామాల్లో గురువారం రైతు రుణ మాఫీ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అదే విధంగా మండల పరిధిలోని బర్ధీపూర్ గ్రామంలోని రైతు వేదికలో రుణ మాఫీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు రావు పాటిల్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత ప్రభుత్వ హాయంలో రుణమాఫీ హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీని నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నేరవేర్చి రైతులకు అవగాహన ఎంతో మేలు చేకూర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు రావు పాటిల్, కాంగ్రెస్ నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్, మల్లికార్జున్, వేణుగోపాల్, సుభాష్ నాయక్,నవాజ్ రెడ్డి, రాంరెడ్డి, సంగమేశ్వర్ ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కొల్చారం

రైతు రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టం అని కొల్చారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్చారంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మల్లేశం గౌడ్, రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పకుండా రైతుల రెండు లక్షల రుణాలను మాఫీ చేయడం మర్చిపోలేనిదన్నారు. నేడు రుణాల మాఫీ చేయడం పట్ల మండలంలోని రైతులు ఎనలేని సంతోషాలను వ్యక్తం చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. రెండు లక్షల రుణాల మాఫీ ప్రక్రియను కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లి ప్రజా పాలన కార్యక్రమాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, గౌడసంఘం మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్, (గజిని), మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, గంగసాని మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మరెల్లి అనిల్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్ధిపేట రూరల్

రైతు వేదికలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం నారాయణరావుపేట సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోగల రైతు వేదికలో మొదటి విడతలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయలు రుణమాఫీ లాంచన ప్రారంభాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు చూపించారు. ఈ మేరకు ఆయా క్రస్టర్ల పరిధిలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నరైతులకు బ్యాంక్ అధికారులు సందేశాలను నివృత్తి చేశారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పరశురాంరెడ్డి ,ఏ ఈ ఓ సుమిత్ర, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గరిపల్లి రాములు, అంజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, సదాశివరెడ్డి, కోదాది రమేష్, ఏల దేవయ్య, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనూర్

రైతు అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసుందని నారాయణాఖేడ్ ఎమ్మెల్యే పి డా సంజీవ్ రెడ్డి అన్నారు. గురువారం నాడు మనూర్ మండలం కేంద్రం లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రుణ మాపి సంబరాలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీలు నెరవేరాలని సీఎం రేవంత్ రెడ్డి చిత్త శుద్ధితో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దిగంబర్ రెడ్డి సిద్ధారెడ్డి రాజు రాఘవ చారి బీరధార్ దత్తు.జగదీష్ రెడ్డి బ్రహ్మానంద రెడ్డి డా. అమృత్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ- మునిపల్లి

మండలంలోని ఆయా గ్రామాలలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతగా రూ.1లక్ష రైతు రుణమాఫీ చేయడం పట్ల మండల కేంద్రమైన మునిపల్లితో పాటు ఆయా గ్రామాల్లో గురువారంనాడు సీఎం రేవంత్ రెడ్డి. మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటానికి క్షీరాభిషేకం రైతులు క్షీరాభిషేకం చేశారు. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. టపాకులు పేలుస్తూ అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఇచ్చిన హామీ మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు మండలంలోని ముంగి గ్రామ రైతు వేదికలో అన్ని గ్రామాల రైతులతో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిలతో కార్యకర్తలతో రైతు రుణమాఫీ నిధుల విడుదలపై సంబరాలు చేసుకున్నారు. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యకక్రమంలో మండల వ్యవసాయ అధికారులు లావణ్య , ఏఈ అర్జున్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రెడ్డి , తిరుపతి రెడ్డి , సామేల్ , జగనాథ్ రెడ్డి , అశ్విన్ పాటిల్ , ముంగి శ్రీనివాసరెడ్డి , రాజేష్ , మును పటేల్ , కార్యకర్తలు రైతులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తిలో బదలీలు సహజం

నవతెలంగాణ దుబ్బాక రూరల్



ఉపాధ్యాయ వృత్తిలో బదలీలు సహజమని మాజీ సర్పంచ్ కండ్లకొయ్య పర్శరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మల్లికార్జున్ అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభుని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీలలో వివిధ పాఠ శాలలకు ఐదుగురు ఉపాధ్యాయులు (విద్యులత, విజయ్ కుమార్, బాల్ రాజ్, అనురాధ, సంజీవ రెడ్డి) ట్రాన్ఫర్ కాగా గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారికి విద్యార్థులు,తల్లిదండ్రులు ,ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలు, జ్ఞాపికలు , పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా బదిలీ అయిన ఉపాధ్యాయులు తమకు పాఠశాలతో, విద్యార్థులతో, ఉపాధ్యాయులతో, గ్రామస్తులతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.ఈ ఉపాధ్యాయులు మాట్లాడుతూ బదిలీలు అనేవి సహజమని కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల బంధం శాశ్వతంగా కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత తదితరులున్నారు.

సైబర్ క్రైమ్,డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ టోల్ ప్లాజా వద్ద ఉన్న బాలుర గురుకుల పాఠశాలలో మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్‌పై విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో ఎం జయచంద్రారెడ్డి, డిఎస్పి వెంకట్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆన్లైన్ యాప్‌ల ద్వారా సైబర్ క్రైమ్ మోసాలు జరుగుతాయని, డీఎస్పీ వెంకట్ రెడ్డి అన్నారు. తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ఎస్ఐ శివానంద సైబర్ క్రైమ్ మోసాలు, మాదక ద్రవ్యాల వినియోగం ఎక్కడైనా జరిగితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎస్ఐ శివానంద, పాఠశాల ప్రిన్సిపాల్ మురళిలు పాల్గొన్నారు.

గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ నమోదు పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

నవతెలంగాణ జోగిపేట : గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. గురువారం సాయంత్రం ఆమె ఆకస్మికంగా ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న కంప్యూటర్ డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు. అర్హులుగా ఉన్న వారి పేర్లను తప్పని సరిగా నమోదు చేయాలని ప్రక్రియను వేగవంతం చేయాలని ఆపరేటర్లకు సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు. జిల్లాలో ఆమె సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టి కేజీబీవీ టీచర్లకు విద్యార్థులకు మేధా సంపతి పెంచేందుకు శిక్షణను ఇప్పించారు. ఆ ప్రోగ్రాం విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ఆమె సూచించారు. విద్యార్థులతో ఆమె మాట్లాడారు. పాఠశాలలో డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్య ఉందని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ తక్షణమే వీరికి మిషన్ భగీరథ మెయిన్ కనెక్షన్ నుంచి ఇవ్వాలని ఆమె ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆమె విద్యార్థులకు చెప్పారు. ఆమె వెంట మండల స్పెషల్ ఆఫీసర్ గీత, తహసిల్దార్ భాస్కర్ కుమార్, ఎంపీడీవో రాజేష్ కుమార్, ట్రాన్స్కో డి శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సారా జ్యోతి ఉన్నారు.

లక్షలోపు రైతు రుణమాఫీ విడుదల

నవతెలంగాణ - ఝరాసంగం



రైతు నేస్తం రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని బర్డిపూర్ క్లస్టర్ రైతు వేదికలో మొదటి విడతగా ఒక లక్ష లోపు రుణాలు కలిగి ఉన్న రైతుల యొక్క రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులతో ముఖాముఖి చర్చలు జరపడానికి, రైతుల కు సందేశం ఇవ్వడానికి వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ఏర్పాటు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడి వారికి ఉన్న సందేహాలకు సమాధానాలు ఇచ్చే ప్రక్రియను రైతులు వీక్షించారు. మండలంలోని 1806 మంది రైతులకు 1,00,000 లోపు రుణమాఫీ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఐనెస్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశం, తాహసిల్దార్ సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, పిఎసిఎస్ చైర్మన్ గౌసొద్దిన్, నాయకులు మల్లన్న పాటిల్, హఫీజ్, వేణుగోపాల్ రెడ్డి, సృజన్ పటేల్,నరేష్, మహేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.